



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గుంటూరు పల్నాడు

సోమవారం 04 ఆగస్టు 2025 - పేజీలు 8



## గుంటూరులో
# ఫెర్టిలిటీ మాయ



పిల్లలు లేని దంపతుల బాధ వర్ణనాతీతం.. పిల్లలు పుట్టడం కోసం వారు చేయని ప్రయత్నం అంటూ ఉండదంటే ఆశ్చర్యం కాదు.. కనిపించిన ఆస్పత్రికల్లా వెళ్తూనే ఉంటారు.. పూజలు, వ్రతాలు, నోములు చేస్తారు.. కానీ పిల్లలు కావాలనే వారి సెంటిమెంట్‌ను మాత్రం మెడికల్ మాఫియా క్యాష్ చేసుకుంటోంది.. పైగా వారి సెంటిమెంట్‌తో చెలగాటం ఆడుతోంది.. సృష్టికి ప్రతి సృష్టి చేస్తారని టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్లను ఆశ్రయిస్తున్నారు.. జంటల దగ్గర నుంచి గుంటూరులో లక్షలు వసూలు చేస్తున్నారు. గుంటూరు జిల్లా వైద్యాధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ నుండి జిల్లా వైద్యాధికారులు కూడా మామూలు గుంజుతున్నట్లు ఈ విధంగా జంటలని నిలువునా మోసం చేస్తున్నారు టెస్ట్ ట్యూబ్ సెంటర్ల నిర్వాహకులు..

### అమ్మతనాన్ని అమ్ముకుంటున్న ఐవిఎఫ్ సెంటర్లు

- డిజైన్ చేసుకొని మరీ పిల్లలకు బర్త్
- సంతానలేమిని క్యాచ్ చేసి క్యాష్ చేసుకుంటున్న ఐవిఎఫ్ సెంటర్లు
- మామూళ్ళ మత్తులో జిల్లా ఆరోగ్య శాఖ అధికారిణి..?



*నేటిదినపత్రిక సూర్య, గుంటూరు, పల్నాడు*

మెడికల్ మాఫియాకు హద్దులు లేకుండా పోతున్నాయి. వైద్యులు దేవునితో సమానం అని జనం నమ్మి వస్తే.. తాము ఏం చేసినా చెల్లుతుందనే రీతిలో మెడికల్ మాయగాళ్లు ప్రవర్తిస్తున్నారు. తాజాగా హైదరాబాద్ ఓ టెస్ట్ ట్యూబ్ సెంటర్ చేసిన నిర్వాకం.. పవిత్రమైన వైద్య వృత్తిలో ఉండి వారు చేసే బాగోతాన్ని బయటపెట్టింది. ఇలాంటివే గుంటూరు కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్నాయనే విమర్శలు వినవస్తున్నాయి. మారిన జీవన శైలి, ఆహారపు అలవాట్ల కారణంగా చాలామంది దంపతులకు పిల్లలు పుట్టడం లేదు. పురుషుల్లో వీర్యకణాల సంఖ్య, నాణ్యత తగ్గిపోవడం, అలాగే స్త్రీలలో బలహీనమైన అండాలు ఉత్పత్తి, ఇతర అనారోగ్య కారణాల వల్ల సహజంగా ఫలదీకరణ జరగడం లేదు. దీంతో ఐవిఎఫ్ సెంటర్లను ఆశ్రయిస్తున్నారు. పేరెంట్స్ అవ్వాలనే కోరికను గుంటూరు కేంద్రంగా క్యాచ్ చేసి క్యాష్ చేసుకుంటున్నాయి ఐవిఎఫ్ సెంటర్లు. పెద్ద పెద్ద మెడిసిన్ చదువులు చదివి అమ్మతనాన్ని అమ్ముకుంటున్నారు కొందరు డాక్టర్లు. గత పదిహేనేళ్ల కింద ఈ పదం కూడా ఎవరికీ తెలియదు.

మిగతా 3లో

## మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిలలో ప్రజా ఫిర్యాదుల వేదికఅమలు

### జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి వెల్లడి




**గుంటూరు, మేజర్ న్యూస్ :** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ను నేడు మండల, డివిజనల్ మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలలో తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు, డివిజనల్ కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించుకో వచ్చునన్నారు. ప్రజలకి పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు తెలిపారు ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

## సమర్థవంతమైన క్రిమినల్ జస్టిస్ సిస్టమ్ 2.0

### డిజిటల్ పోలీసింగ్‌లో పల్నాడు జిల్లా ముందడుగు

ఏపీ పోలీస్ శాఖ దేశంలోనే డిజిటల్ పోలీసింగ్‌కు రోల్ మోడల్‌గాఆరింది. కేంద్ర హెూంశాఖ ఆమోదంతో రూ.88.03 కోట్లతో అమలు చేస్తున్న ఇంటర్ ఆపరేబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్ (ఐసీజెఎస్) 2.0 ప్రాజెక్ట్ ద్వారా రాష్ట్రం క్రిమినల్ జస్టిస్ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికింది. ఈ వ్యవస్థలో పోలీస్, జైళ్లు, ప్రాసిక్యూషన్, ఫోరెన్సిక్స్, కోర్టులు వంటి ఐదు కీలక విభాగాలు డిజిటల్ సాంకేతికత ద్వారా ఒకదానితో ఒకటి సమన్వయంతో పనిచేస్తాయి. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా ఈ ప్రాజెక్ట్ అమలులో ముందంజలో ఉంది.....







*పల్నాడు జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్*

2022 ఏప్రిల్ 4న నరసరావుపేట కేంద్రంగా ఏర్పడిన పల్నాడు జిల్లా, 7,298 చ.కి.మీ. విస్తీర్ణంతో కోస్తాంధ్రలో కీలక జిల్లాగా ఉంది. నాగార్జునసాగర్ ఆనకట్ట, అమరావతి స్తూపం, కొండవీడు కోట వంటి ప్రముఖ పర్యాటక ఆకర్షణలతో పాటు, ఈ జిల్లా ఇప్పుడు డిజిటల్ క్రిమినల్ జస్టిస్ వ్యవస్థలో ముందుంది.పల్నాడు జిల్లాలో ఐసీజెఎస్ 2.0 అమలు అత్యంత సమర్థవంతంగా జరుగుతోంది. జిల్లాలోని పోలీస్ స్టేషన్లు, కోర్టులు, ఫోరెన్సిక్ యూనిట్లు అత్యాధునిక పరికరాలతో

మిగతా 3లో..

## స్మార్ట్ మీటర్లు వద్దంటూ సంతకాల సేకరణ




**తెనాలి, మేజర్ న్యూస్ :** విద్యుత్ పంపిణీ మొత్తాన్ని ఆదానీ కంపెనీకి అప్పగించేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్న దీని వలన రైతులకు మరియు ఎస్సీ ఎస్టీ గృహ వినియోగ దారులకు ఉచిత విద్యుత్తు రద్దవుతుందని దీన్ని ప్రతిఘటనంచాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివ సాంబిరెడ్డి తెలిపారు. ఆదివారం గుడివాడ గ్రామంలో సంతక సేకరణలో భాగంగా రైతులు, కౌలు రైతులని కలసి సంతక సేకరణ చేయించారు. గతంలో ప్రస్తుతం ఉన్న మీటర్లను మార్చినప్పుడు వినియోగదారుల నుండి ఎటువంటి డబ్బులు వసూలు చేయలేదని ఆయన తెలిపారు. కానీ ఇప్పుడు స్మార్ట్ మీటర్లకు అయ్యే ఖర్చు 9 నుండి 18 వేల రూపాయలు రానున్న కాలంలో ప్రతినెల వాయిదాలు పద్ధతులు వినియోగదారుల నుండి వసూలు చేయటం భారంగా మారుతుందని తెలిపారు. అదాని స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఈనెల 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు గ్రామ సచివాలయాల్లో ముఖ్యమంత్రి గారికి వినతిపత్రాలు ద్వారా సమస్యను తెలిపాలని ఆయన పేర్కొన్నారు. జ్యోతుల కోటేశ్వరరావు, బండి సుధాకర్, బురదగుంట భాస్కరరావు, తురకా బాబు, బురదగుంట పిచ్చయ్,య బండి మార్కు, కస్మర్తి ప్రసాదరావు, పొందుగల పోలీస్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుని పర్యటన విజయవంతం చేయండి

**– బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు**




**గుంటూరు మేజర్ న్యూస్ :** బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటిసారి పివిఎన్ మాధవ్ గుంటూరు జిల్లా పర్యటనకు వస్తున్నారని, ఐదో తేదీ ఉదయం నుండి సాయంత్రం వరకు వివిధ కార్యక్రమాలలో పాల్గొంటారని రాష్ట్ర అధ్యక్షుని పర్యటనను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతి రావు పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేసారు. అరండల్ పేట లోని యోగిభవన్ లో జరిగిన పత్రిక విలేఖరుల సమావేశమునకు బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు జిల్లా ఇన్చార్జి తమనంపూడి రామకృష్ణారెడ్డి ఆదివారం మాట్లాడారు. శ్రీ కన్వెన్షన్ నందు విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం జరుగుతుందని అలాగే వేర్వేరు కార్యక్రమాల్లో పాల్గొంటారని వెల్లడించారు. ఈ విలేఖరుల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్సులు బజరంగ్ రామ కృష్ణ, తోట శ్రీనివాసరావు, కార్యదర్శి నారాయణరెడ్డి సీనియర్ నాయకులు వైవి సుబ్బా రావు, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మాచర్ల యేసయ్యకు ఎస్సీ సెల్ దుర్గి మండల అధ్యక్ష పదవి

**దుర్గి మేజర్ న్యూస్ :**



పల్నాడు జిల్లా దుర్గి మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా మాచర్ల యేసయ్యను నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. పార్టీ ప్రారంభం నుంచి క్రియాశీలకంగా పనిచేస్తున్న యేసయ్య గతంలో కూడా దుర్గి వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, మాజీ ఎమ్మెల్యే, జిల్లా వైసీపీ అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణరెడ్డి మరియు జిల్లాలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొమ్ము చంద్రశేఖర్ మద్దతుతో తన నియామకం జరిగిందని తెలిపారు. అలాగే నియోజకవర్గ నాయకులకు, మండల నాయకులకు, స్వగ్రామమైన ముటుకూరు నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో ఎస్సీ వర్గాలను సమష్టిగా ముందుకు తీసుకువెళ్లే దిశగా పనిచేస్తానని, ఎస్సీలకు న్యాయం జరగాలంటే తిరిగి వైఎస్ జగన్ మళ్లీ సీఎం కావడం అవసరమని ఆయన అన్నారు.

## రాష్ట్ర ప్రజలకు పండగ వాతావరణం తెచ్చిన కూటమి ప్రభుత్వం: యాగంటి



**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం పండుగ వాతావరణం తీసుకువచ్చిందని మాచర్ల మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతి రైతుకు ఏడాదికి రూ. 20,000ల ఆర్థిక సాయం చేస్తామని ఎన్నికలకు ముందు నారా చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీ 'అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్' పథకం కింద 46,85,838 మంది రైతుల ఖాతాల్లో మొదటి విడతగా రూ. 3,174.43 కోట్లు జమ చేసింది కూటమి ప్రభుత్వం అని వెల్లడించారు. రైతులు పొలం పనులు ప్రారంభిస్తున్న సమయంలో రైతులకు పెట్టుబడి ఇబ్బందులు లేకుండా కూటమి ప్రభుత్వ నగదు జమ చేయడం జరిగిందని వెల్లడించారు. రైతు సోదరులందరూ కూడా పంటను ఈ క్రాప్ బుకింగ్ తప్పకుండా చేపించుకోవాలని రైతు సోదరులని కోరారు. గత సంవత్సరం ఈ క్రాప్ బుకింగ్ చేసుకోకపోవడం వలన గత సంవత్సరం పండించిన కంది పంటని ప్రభుత్వం మార్కెట్ ధర కన్నా తక్కువగా 1500 తక్కువ ధరకే అమ్ముకోవాల్సి వచ్చిందని అందువల్ల రైతులు నష్టం వస్తుంది కాబట్టి ప్రతి పంటని ఈ క్రాప్ బుకింగ్ కచ్చితంగా చేపించుకోవాల్సిందిగా యాగంటి గ రైతు సోదరులని కోరారు. రాష్ట్రము లో రైతులు మీద వున్నా నీటి పన్ను వడ్డీ కింద చెల్లించవలసిన 70 కోట్లు మాఫీ చేయటం జరిగిందని రైతుల పక్షపాతి మన చంద్రన్న అని వెల్లడించారు. మాచర్ల శాసనసభ్యులు శ్రీ జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఎమ్మెల్యే అయిన తరవాత వెంటనే మేజర్, మైనర్ కాలవలో సాగునీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న పూడికను తీపించి రైతులను ఆదుకోవడం జరిగింది అని అన్నారు. అలాగే గత 70 సంవత్సరాలుగా పల్నాడు, ప్రకాశం జిల్లాల ప్రజల ఎదురుచూస్తున్న చిరకాల కోరిక అయిన వరికపూడిశెల నిర్మాణానికి అడవి శాఖకి 14 కోట్ల 81 లక్షలు జమ చేయడం జరిగిందని మరియు ప్రాజెక్టుకు 350 కోట్లు వచ్చాయని శ్రీ జూలకంటి బ్రహ్మానందరెడ్డి కృషి వల్ల వరికపూడిశెల ప్రాజెక్టు పనులు త్వరలో మొదలై 2029 కల్లా పూర్తి అవుతుందని లక్ష ఎకరాలకు నీరు అందించడం జరుగుతుందని అని వెల్లడించారు. మాచర్ల నియోజకవర్గ లో అధ్వానంగా వున్నా రోడ్ల మొత్తాన్ని ఆధునికరించి మరియు నూతన రోడ్లకు నిర్మిస్తూ భారీ ఎత్తున రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు నిధులు సాధిస్తూ మాచర్ల నియోజకవర్గం లో ప్రతి ఇంటికి కులాయి కోసం జలసిరి ప్రాజెక్టు ద్వారా 780 కోట్లు, తారు రోడ్ల కోసం 118 కోట్లు, తాళ్లపల్లి దగ్గర కేంద్ర విద్యాలయం కోసం 26 కోట్లు, ఇలా అన్ని రంగాలని అభివృద్ధి కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి భారీగా నిధులు సేకరిస్తున్నారు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి అని వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎన్ని కష్టాల్లో ఉన్నా, ఆ కష్టాలు మొత్తం చంద్రబాబు వరకే పరిమితం అని ఆంధ్రప్రదేశ్ ప్రజలు సుఖశాంతులతో ఉండేలా ఆ కష్టం ఆంధ్రప్రదేశ్ ప్రజల వరకు రాకుండా చూసుకునే బాధ్యత కూటమి ప్రభుత్వం అని వెల్లడించారు. అన్నదాత సుఖీభవ, దీపం, తల్లికి వందనం, అన్న క్యాంటీన్, పెన్షన్ల పెంపు, మత్స్యకారుల సేవ ఇలా అనేక సంక్షేమ పథకాలతో ప్రజలకు అండగా నిలుస్తుంది కూటమి ప్రభుత్వం అని వెల్లడించారు. ప్రతి రైతు ఇంటా సంతోషం వెల్లి విరిసేలా రెట్టింపు సంక్షేమం అందిస్తోంది సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం. గత పాలకుల కంటే రైతుకి అన్నదాత –సుఖీభవ కింద రూ. 6,500 ఎక్కువ లబ్ధి చేకూరింది అని యాగంటి వెల్లడించారు. రైతులకు నిధులు, నీళ్లు, ఎరువులు, విత్తనాలు, యంత్ర పరికరాలు అందిస్తోంది కూటమి ప్రభుత్వం. పంటలకు మద్దతు ధర ఇస్తూ రైతన్నలకు అండగా ఉంటుంది కూటమి ప్రభుత్వం అని వెల్లడించారు. రాష్ట్రంలో ఆడ బిడ్డలు అందరికి "స్త్రీ శక్తి" పేరుతో ఉచిత బస్సు ప్రయాణం చంద్రబాబు మాటిచ్చిన విధంగా ఈ నెల 15 నుంచి అమలు చూస్తుంది చంద్రన్న ప్రభుత్వం వెల్లడించారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలంటే నిజాయితీ, దమ్ము ఉండాలి అని పింఛన్ 1000 పెంచుతా అన్న హామీని నెరవేర్చడానికి జగన్ ఐదేళ్లు తీసుకున్నాడు. కానీ నారా చంద్రబాబు గారు అధికారంలోకి వస్తూనే ఒకేసారి 1000 పెంచేశారు. తన మొదటి 5 సంతకాలతో పాటు... ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను కూడా ఏడాది కాలంలోనే దాదాపు నెరవేర్చింది కూటమి ప్రభుత్వం అని వెల్లడించారు. ఒకప్పుడు చంద్రబాబు కృషితో మైక్రోసాఫ్ట్ సంస్థ అమెరికా తర్వాత బయటి దేశాలలో తన మొదటి కార్యాలయాన్ని హైదరాబాద్ లో ఏర్పాటు చేసింది. ఇప్పుడు అదే విధంగా లోకేష్ కృషితో గూగుల్ సంస్థ అమెరికా తర్వాత బయటి దేశాలలో తన అతిపెద్ద డేటా సెంటర్ ను విశాఖలో ఏర్పాటు చేస్తోంది అని నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాము అన్ని రంగాల్లో దూసుకెళుతుందని వెల్లడించారు. విధ్వంసానికి బ్రాండ్ అంబాసిడర్ జగన్మోహన్ రెడ్డి అని అన్ని వ్యవస్థలనూ సర్వ నాశనం చేసి,విలువలు మంటగలిపాడు జగన్ రెడ్డి అని వెల్లడించారు. యంగ్ విజనరీ లీడర్ నారా లోకేష్ నిర్మాణాత్మక నిర్ణయాలతో విలువలు కాపాడుతున్నారు అని వ్యవస్థలను బలోపేతం చేస్తున్నారు అని ఇప్పటికే ఆంధ్ర రాష్ట్రానికి 10 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు నారా లోకేష్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఓటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిషన్ గ్రీన్ గుంటూరులో స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం కీలకం

**– 5 లక్షల మొక్కలను నాటడమే లక్ష్యగా ముందుకు**

**– నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**



**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థ చేపట్టిన మిషన్ గ్రీన్ గుంటూరులో స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం కీలకమని, వారు సూచనలు, సలహాలతో పర్యావరణహిత గుంటూరు కోసం కృషి చేస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో మిషన్ గ్రీన్ గుంటూరుపై ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పర్యావరణ హిత గుంటూరే లక్ష్యంగా గుంటూరు నగరపాలక సంస్థ మిషన్ గ్రీన్ గుంటూరు కార్యక్రమం చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా ఈ సీజన్ లో దశలవారీగా 5 లక్షల మొక్కలను నాటడం ద్వారా పచ్చదనం పెంపు, పారిశుధ్య పనులలో మెరుగుదల, వ్యర్థాలను తడిపొడిగా వేరు చేసి తీసుకోవడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం, విక్రయం నిషేదం, నగరంలోకి వచ్చే ప్రధాన మార్గాలు, జంక్షన్లు, ఐలాండ్స్, పార్కులు, డివైడర్లపై పచ్చదనం పెంపు వంటి చర్యలు పగడ్బందీగా తీసుకొబోతున్నామని తెలిపారు. మిషన్ గ్రీన్ గుంటూరుని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా స్వచ్ఛంద సంస్థలు ప్రధానంగా హెూం, క్లస్టర్ కంపోస్ట్ తయారీ, మొక్కల పెంపకం, ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌లకు ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులను అందించుట వంటి అంశాల్లో సహకరించాలని కోరారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదం అమలు, నిషేదం కేటగిరిలోకి వచ్చే వస్తువులతో స్తిక్కర్స్ కూడా రూపొందిస్తామని తెలిపారు. స్పందించిన చెలికాని సీతారామయ్య 1000 మొక్కలు నాటి సంరక్షిస్తామని, గుడ్డ సంచులను అందిస్తామని మానవత సంస్థ ప్రతినిధులు, హెూం కంపోస్ట్, క్లస్టర్ కంపోస్ట్ లపై ప్రజలకు వార్డ్ ల వారీగా అవగాహన కల్గిస్తామ్మి ఐటిసి ప్రతినిధులు కమిషనర్ కి తెలిపారు. సమావేశంలో గ్లోబల్ ఎన్విరాన్మెంట్ ఎకాలజీ ప్రొటెక్షన్ సర్వీస్ వ్యవస్థాపక అధ్యక్షులు చెలికాని సీతారామయ్య, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రెసిడెంట్ కె.శ్రీనివాస్, సెక్రెటరి కె.సతీష్, ఐటిసి ఫినిష్ మేనేజర్ నారాయణ, పర్యావరణ విద్య నోడల్ అధికారి తిరుపతిరెడ్డి, జిఎంసి సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కన్సల్టెంట్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అన్యాక్రాంతమైన స్వామి వారి ఆస్తులను కాపాదుకుందాం

**– విశ్వకర్మ బైకు యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే**



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** పట్టణంలో అన్యక్రాంతమైన బ్రహ్మంగారి దేవాలయం ఆస్తులను కాపాడాలని,విశ్వకర్మలకు చట్టసభల్లో స్థానం కల్పించాలని విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటుచేసి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతూ పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణం నుండి విజయవాడ వరకు పల్నాడు జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సుతారం వాసు ఆధ్వర్యంలో చేపట్టిన విశ్వకర్మ బైక్ యాత్ర కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి విశ్వబ్రాహ్మణ సంఘీయులు పాల్గొని విజయవంతం చేశారు. నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులకు అన్ని విషయాలలో అండగా ఉంటానని వారి ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం నుండి తోడ్పాటు కల్పించే విధంగా కృషి చేస్తానని అన్నారు. కూటమి ప్రభుత్వం వెనుకబడిన బీసీ వర్గాలకు అండదండగా ఉంటుందని, చేతివృత్తులు చేసుకునే విశ్వబ్రాహ్మణలకు ప్రోత్సాహం అందించేందుకు ప్రభుత్వం నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మరొకసారి బడుగు బలహీన వర్గాలకు పక్షాన నిలబడే కూటమి ప్రభుత్వాన్ని గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని ఎమ్మెల్యే అన్నారు. అలాగే బైక్ యాత్ర చేపట్టిన విశ్వబ్రాహ్మణులకు శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సుతారం వాసు మాట్లాడుతూ అన్న నందమూరి తారకరామారావు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి సినిమా తీసి మాకు ఆరాధ్య దైవం అయ్యారని, మొదటి నుండి టిడిపి పార్టీకి మద్దతుగా నిలిచామని అన్నారు. అలాగే నరసరావుపేట పట్టణంలో సత్తెనపల్లి రోడ్ల గల శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవాలయం ఆస్తులను అక్రమంగా అమ్మడం పై విచారణ జరిపించి సంఘానికి చెందిన దేవాలయ భూములను కాపాడాలని ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో భాగంగా విజయవాడ అమ్మవారికి శ్రావణమాసం సందర్భంగా సారె బహుకరించి అమ్మవారు ఆశీస్సులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బొప్పూడి సాయిప్రసాద్, కోశాధికారి వేములూరి రాంబాబు, దాచేపల్లి టౌన్ ప్రెసిడెంట్ త్రయంబకచారి , మండల ప్రెసిడెంట్ నాగ బ్రహ్మాచారి ,గురజాల మండల ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు , టౌన్ ప్రెసిడెంట్ కుందుర్తి కోటేశ్వరరావు, మాచర్ల నుండి గురజాల అప్పారావు, పిడుగురాళ్ల ప్రెసిడెంట్ దికొండ లక్ష్మణాచారి, కారంపూడి మండల ప్రెసిడెంట్ లింగాచారి మరియు జిల్లాలోని విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు.

# సమర్థవంతమైన క్రిమినల్ జస్టిస్ సిస్టమ్ 2.0

**మొదటిపేజి తరువాయి**

అప్‌గ్రేడ్ చేయబడ్డాయి. నరసరావుపేట, గురజాల, చిలకలూరిపేట, మాచెర్ల వంటి ప్రధాన పట్టణాల్లోని పోలీస్ స్టేషన్లు ఆల్-ఇన్-వన్ పీసీలు, వెబ్‌క్యామ్‌లు, మొబైల్ డేటా టెర్మినల్స్‌తో సమన్వయంతో పనిచేస్తున్నాయి. జిల్లాలోని జైళ్లలో బయోమెట్రిక్ హాజరు పరికరాలు భద్రతను మెరుగుపరిచాయి. 2024లో జిల్లాలో ఉద్రిక్తతలు, రాజకీయ ఘర్షణలు నమోదైనప్పటికీ, ఐసీజెఎస్ 2.0 ద్వారా క్రైమ్ సీన్ డాక్యుమెంటేషన్, సాక్ష్యాల ట్రాకింగ్, నిందితుల గుర్తింపు వంటి ప్రక్రియలు వేగవంతమయ్యాయి. ఉదాహరణకు రెంటాల, పాకాలపాడు, దూళిపాళ్ల గ్రామాల్లో జరిగిన ఘర్షణల సమయంలో మొబైల్ డేటా టెర్మినల్స్, ఫింగర్‌ప్రింట్ స్కానర్లు దర్యాప్తును సమర్థవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించాయి.

**సమగ్ర డిజిటల్ విప్లవం**

ఐసీజెఎస్ 2.0 కింద రాష్ట్రవ్యాప్తంగా అత్యాధునిక పరికరాల కొనుగోలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి జరిగింది. రాష్ట్రంలోని 465 పోలీస్ స్టేషన్లు, కోర్టు కాంప్లెక్స్‌లు, ఫోరెన్సిక్ ల్యాబ్‌లు, జైళ్లు, ప్రాసిక్యూషన్ కార్యాలయాల కోసం కింది పరికరాలు సమకూర్చబడ్డాయి. 4,575 ఆల్-ఇన్-వన్ పీసీలు ప్రతి పోలీస్ స్టేషన్‌కు 4 డెస్క్‌టాప్‌లు, కోర్టు కాంప్లెక్స్‌కు 2, స్టేట్ ఫోరెన్సిక్ ల్యాబ్‌కు 5, రీజనల్ ల్యాబ్‌లకు 3 డెస్క్‌టాప్‌లు ఏర్పాటు. 1,259 వెబ్‌క్యామ్‌లు ఏర్పాటు, వీడియో కాన్ఫరెన్సింగ్, సాక్ష్యాల రికార్డింగ్ కోసం ఏర్పాటు చేశారు. 520 హై-ఎండ్ ల్యాప్‌టాప్‌లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అసిస్టెంట్ ప్రాసిక్యూటర్ల కోసం ఏర్పాటు చేశారు. 1,483 మల్టీ ఫంక్షనల్ ప్రింటర్లు ఏర్పాటు చేశారు. 2,264 మొబైల్ డేటా టెర్మినల్స్, 5,510 ఎడ్జ్ డివైస్‌లు, 6,792 స్కానర్లు, 1,051 కోడ్ రీడర్లు, 1,109 ఫింగర్‌ప్రింట్ ఎన్యూమరేషన్ డివైస్‌లు, 208 బయోమెట్రిక్ హాజరు పరికరాలు, 3 సంవత్సరాల ఆన్‌సైట్ వారంటీతో సమకూర్చబడ్డాయి.

**పల్నాడు జిల్లాలో..** జిల్లాలో 28 మండలాలు, 527 గ్రామాలు ఉన్నాయి. ఈ జిల్లాలో ఐసీజెఎస్ 2.0 కింద సమకూర్చిన పరికరాలు జిల్లా పోలీస్ స్టేషన్లు, కోర్టులు, జైళ్లలో సమగ్రంగా వినియోగించబడుతున్నాయి. ఉదాహరణకు నరసరావుపేట, గురజాల, చిలకలూరిపేటలోని ప్రధాన స్టేషన్లలో ఆల్-ఇన్-వన్ పీసీలు, మల్టీ ఫంక్షనల్ ప్రింటర్లు, వెబ్‌క్యామ్‌లు అమర్చబడ్డాయి. జిల్లాలోని రీజనల్ ఫోరెన్సిక్ ల్యాబ్‌లో స్కానర్లు, కోడ్ రీడర్లు సాక్ష్యాల విశ్లేషణను వేగవంతం చేశాయి. జిల్లా జైళ్లలో బయోమెట్రిక్ హాజరు పరికరాలు, సీసీటీవీ సిస్టమ్స్ భద్రతను పెంచాయి. ఐసీజెఎస్ 2.0 ద్వారా పల్నాడు జిల్లాలో నేరాల దర్యాప్తు, న్యాయవిచారణ ప్రక్రియలు వేగవంతమయ్యాయి. డిజిటల్ డేటా మార్పిడి వల్ల సాక్ష్యాలు, ఫైళ్లు త్వరగా బదిలీ అవుతున్నాయి. ఉదాహరణకు క్రైమ్ సీన్ నుంచి సేకరించిన ఫింగర్‌ప్రింట్‌లు, ఫొటోలు రియల్ టైమ్‌లో ఫోరెన్సిక్ ల్యాబ్‌లకు చేరుతున్నాయి. ఇది నేరస్తుల గుర్తింపును వేగవంతం చేస్తోంది. అదనంగా, వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా న్యాయవిచారణలు సులభతరమవుతున్నాయి, ఖైదీల రవాణా ఖర్చులు తగ్గుతున్నాయి. పల్నాడు జిల్లా ఈ ప్రాజెక్ట్‌ను సమర్థవంతంగా అమలు చేస్తూ డిజిటల్ పోలీసింగ్‌లో దేశవ్యాప్తంగా ఒక ఉదాహరణగా నిలుస్తోంది. ఈ వ్యవస్థ ద్వారా న్యాయం వేగవంతం, పారదర్శకం, విశ్వసనీయంగా మారుతోంది. అయితే గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ కనెక్టివిటీ, సాంకేతిక నైపుణ్యాలు మెరుగుపరచడం వంటి సవాళ్లను అధిగమించాల్సి ఉంది. ఆంధ్రప్రదేశ్, ముఖ్యంగా పల్నాడు జిల్లా, ఐసీజెఎస్ 2.0 ద్వారా భవిష్యత్ న్యాయవ్యవస్థకు బాటలు వేస్తోంది.

# బ్రెయిన్ డెడ్‌తో అవయవ దానం చేసిన జన సైనికుడి కుటుంబం

- చందు వీర వెంకట వసంత రాయలు కుటుంబ నిర్ణయం
- మానవత్వంతో వికసించింది..
- శాసన మండలి ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** మరణించిన తరువాత జీవించే అవకాశం అవయవ దానంతోనే లభిస్తుందని శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ అన్నారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి గుంటూరు రమేష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్ అయిన కృష్ణా జిల్లా కృత్తివెన్ను మండలం చందాల గ్రామానికి చెందిన జన సైనికుడు చందు వీర వెంకట వసంత రాయలు కుటుంబాన్ని ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరావుతో కలిసి ఆదివారం పరామర్శించారు. పార్టీ తరఫున అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పుట్టెడు దుఃఖంలో కూడా అవయవ దానం చేయడానికి ముందుకు వచ్చి వసంత రాయలు కుటుంబం మానవత్వంతో కూడిన నిర్ణయం తీసుకుందన్నారు. ఈ సందర్భంగా పి. హరిప్రసాద్ మాట్లాడుతూ... " చందు వీర వెంకట వసంత రాయలు మరణం ఆ కుటుంబానికి, పార్టీకి తీరని లోటు. జన సైనికుడు అకాల మరణం విషయం తెలిసిన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఎంతో బాధపడ్డారు. తక్షణం కుటుంబాన్ని పరామర్శించి, పార్టీ తరఫున భరోసా ఇవ్వాలని ఇక్కడికి పంపించార"న్నారు.

**పవన్ కళ్యాణ్ స్ఫూర్తితోనే...** మృతుడు కుమారుడు సీతారామరాజు మాట్లాడుతూ.. "మా నాన్న మరణానంతరం కూడా ఏదో ఒక రూపంలో ఎవరో ఒకరి దేహంలో జీవించే అవకాశం ఉంటుందని అవయవదానానికి అంగీకరించాం. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ స్ఫూర్తితోనే మా కుటుంబం అవయవదానానికి అంగీకరించాం. పుట్టిన ప్రతి ఒక్కరు సమాజానికి ఎంతో కొంత ఉపయోగపడాలని ఆయన ఆకాంక్షిస్తారు. ఆయనను స్ఫూర్తిని అందిపుచ్చుకొని అవయవదానానికి అంగీకరించాం. డాక్టర్ అనూష మాట్లాడుతూ... "పుట్టెడు దుఃఖంలో కూడా అవయవ దానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులు అభినందనీయులు. కష్ట సమయంలో కూడా నలుగురిని బతికించాలన్న వారి ఆకాంక్ష చాలా గొప్పది. ఇంటి పెద్ద దిక్కు కోల్పోయినా.. మనో ధైర్యం కోల్పోకుండా అవయవదానం గురించి మేము చెప్పిన వెంటనే ఒప్పుకున్నార"న్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బిట్రగుంట మల్లిక, పాకనాటి రమాదేవి, తోట సత్యనారాయణ, చందు సాంబశివరావు పాల్గొన్నారు.

# పీఎం కిసాన్ నిధులు రైతులందరికి అందేల ప్రభుత్వం చర్యలుతీసుకోవాలి

- రైతులను ఆఫీస్ ఎక్సల చుట్టూ తిప్పకుండా చూడాలి
- పీఎం కిసాన్ నిధులు పడని రైతులకోసం సదస్సులు నిర్వహించాలి




**గుంటూరు, మేజర్ న్యూస్:** పీఎం కిసాన్ పథకం మొదలైనప్పటి నుంచి జిల్లాలో చాలా మంది రైతులకు పీఎం కిసాన్ నిధులు జమకావటం లేదని ఫలితంగా చాలా మంది రైతులు మొదట నుంచి పీఎం కిసాన్ సాయం ను నష్ట ఫోతున్నారని కేవలం రాష్ట్ర ప్రభుత్వం అందించే పెట్టుబడి సాయం మాత్రమే అందుతుందని వీరంధరికీ పీఎం కిసాన్ నిధులు మొదటనుంచి అందే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రైతులు కోరుతున్నారు. ఆఫీసుల వద్దకు పీఎం కిసాన్ నిధుల కొరకు వెలుతుంటే సైట్ ఓపెన్ కావటంలేదని రకరకాల కారణాలు చేబుతున్నారని అన్ని సక్రమంగా ఉన్నా చాలా మంది రైతులకు పీఎం కిసాన్ నిధులు మొదట నుంచి అందటంలేదని అలాంటి రైతులను రాష్ట్ర ప్రభుతం గుర్తించి అధికారులచె సంబందిత పత్రాలు తీసుకొని రైతులను అక్కడ కు ఇక్కడకు ఆఫీసులచుట్టూ తిప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుకీభవ ఫధకం సాయం ఫొందే రైతు లందరికి పీఎం కిసాన్ నిధులు మొత్తం జమ అయ్యేలా చూడాలని ఇందువల్ల జిల్లాలో వేలాది మంది పీఎం కిసాన్ నిధులు పడని రైతులకు మేలు జరుగుతుందని ఇందుకోసం ప్రతేయ్యేక సదస్సులు నిర్వహించాలని రైతులు కోరుతున్నారు

# అధైర్యపడొద్దు.. నేనున్నాను

- సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులతో ఎమ్మెల్యే నసీర్
- ఇద్దరికి రూ.10.08 లక్షల చెక్కుల మంజూరు



**గుంటూరు, మేజర్ న్యూస్** సీఎం రిలీఫ్ ఫండ్ సాయం అందుకున్న పేదల చిరునవ్వులే కూటమి ప్రభుత్వానికి ఆశీర్వాదం అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. స్థానిక గుంటూరువారితోట మూడో లైనుకు చెందిన బూరుగుమల్ల రమాదేవి, సంజీవయ్య నగర్ నాలుగో లైనుకు చెందిన పెరికల ఉషారాణి ఇళ్ల వద్దకు ఆదివారం ఎమ్మెల్యే నసీర్ స్వయంగా వెళ్లి రూ. 10.08 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. వీరిద్దరూ అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నారు. వైద్య ఖర్చుల కోసం అప్పులపాలవడంతో సాయం కోసం ఎమ్మెల్యే నసీర్ ను సంప్రదించారు. దీంతో ఎమ్మెల్యే వెంటనే స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయించారు. దీనికి సంబంధించి ఉషారాణికి రూ. 5,06,432, రమాదేవి రూ. 5, 01,198 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరయ్యాయి. వీటిని ఎమ్మెల్యే నసీర్ స్వయంగా వారి లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి అందించారు. దీంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. తాము సీఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే నసీర్ కు రుణపడి ఉంటామని కృతజ్ఞతాపూర్వకంగా తెలియజేశారు.

# గుంటూరులో ఫెర్టిలిటీ మాయ..!

**మొదటిపేజి తరువాయి**

**డిజైన్ చేసుకొని పిల్లలకు బర్త్..** గుంటూరులో ఇద్దరు డాక్టర్స్ పుట్టబోయే బిడ్డ కలర్, ఎత్తు, రూపం, తెలివితేటలు అన్నీ ఎలా కావాలంటే అలా మీకు పిల్లల్ని పుట్టిస్తామని లక్షలకి లక్షల ప్యాకేజీలు ముందు పెడుతున్నారని సమాచారం. సంతానలేమి సమస్యలకు ఐవిఎఫ్, స్పెర్మ్ డొనేషన్, సరోగసీ అనే మూడు పద్ధతులు ఉన్నాయి. ఐవిఎఫ్ అంటే సహజంగా అండం, శుక్రకణాలు కలవలేని పరిస్థితిలో ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్ ప్రక్రియ చేస్తారు. ఇందులో తల్లిదండ్రుల అండం, స్పెర్మ్ వాడుతారు. ఇక స్పెర్మ్ డొనేషన్ అంటే స్త్రీ భాగస్వామికి స్పెర్మ్ క్వాలిటీ సరిగా లేకుంటే మరో వ్యక్తి నుంచి శుక్రకణాలు తీసుకుంటారు. ఇదే ప్రక్రియను తల్లి అండం తీసుకుని మరో మహిళ గర్భసంచిలో ప్రవేశపెడితే దాన్ని సరోగసీ అంటారు. వీటితో పాటు ఇప్పుడు ఐవిఎఫ్ లో కొత్త తరహా విధానం వచ్చింది. ఎలాంటి పిల్లలు కావాలో డాక్టర్లకు చెబితే వాళ్లు ఆయా లక్షణాలు ఉన్న వ్యక్తల నుంచి స్పెర్మ్, ఎగ్ తీసుకొని పిల్లలు కావాలనుకునే వారి గర్భంలోకి ప్రవేశపెడతారని వెల్లడిస్తున్నారు.

**గుంటూరు కేంద్రంగా..** ప్రస్తుతం గుంటూరులో అహల్య ఐవిఎఫ్ సెంటర్, సస్య ఫెర్టిలిటీ సెంటర్, కోమలి ఫెర్టిలిటీ సెంటర్, మీనాక్షి ఫెర్టిలిటీ సెంటర్, ఒయాసిస్, ప్రగతి ఐవిఎఫ్ ఫెర్టిలిటీ, భవ్య ఫెర్టిలిటీ సెంటర్, బెర్త్ హెల్త్ ఫెర్టిలిటీ, మాధవి మెటర్నిటీ అండ్ ఇన్ ఫర్టిలిటీ సెంటర్, సుజాత లాప్రోస్కోపీ అండ్ ఇన్ ఫర్టిలిటీ సెంటర్, సింగు హాస్పిటల్ తో పాటు మరో రెండు ఉన్నాయని అంటున్నారు. వీటన్నింటిపై రకరకాల ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్లలో అనేక భాగోతాలు ఉన్నాయని, లక్షలకి లక్షలు ప్యాకెజీ పేరుతో దోచుకుంటున్నారని అక్కడ ట్రీట్మెంట్ తీసుకున్న దంపతులతో పాటు ప్రస్తుతం వైద్యం తీసుకుంటున్న దంపుతులు చెప్పుకొస్తున్నారు.

## శాంతియుత నిరసనల కొరకు స్థలం కేటాయింపు

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉన్నందున పలు నిరసన కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఇబ్బందిగా ఉంది. అధికారులను పలు రాజకీయపార్టీలు,ప్రజాసంఘాలు పల్నాడు జిల్లా కలెక్టర్ ను పలు దఫాలుగా కోరారు. నరసరావుపేట ఆర్డిఓ ను నరసరావుపేట మున్సిపల్ కమిషనర్ కు గతంలో వినతి పత్రాలు అందజేశారు. దీంతో ఎక్కడా ట్రాఫిక్ కు ఇబ్బంది లేని నరసరావుపేట గాంధీ పార్కు ఎదురు గోడను ఆనుకొని శాంతియుత నిరసనలు తెలియజేసుకునేందుకు పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు.నరసరావుపేట మున్సిపల్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

# నగరంలో అనధికార నిర్మాణాలకు నోటీసులు ఇచ్చి కూల్చివేయండి

**– అక్రమాలు పట్టించుకోని పట్టణ ప్రణాళిక అధికారులపై ఆగ్రహం – నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**
**– అరండల్ పేట, గుంటూరువారి తోట ప్రాంతాల్లో అనధికార కట్టాడాలు గుర్తింపు**



**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అనధికార నిర్మాణాలను నోటీసులు ఇచ్చి కూల్చి వేయాలని, నిర్దేశిత భవన నిర్మాణ ప్లాన్ లేకుండా, నిబందనలు పాటించకుండా జరుగుతున్న నిర్మాణాలను ఉపేక్షించబోమని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. ఆదివారం అరండల్ పేట, గుంటూరు వారి తోట ప్రాంతాల్లో అనధికార కట్టాడాలు, బ్రాడీపేట, పట్టాభిపురం మెయిన్ రోడ్, జేకేసి కాలేజి రోడ్ ప్రాంతాల్లో రోడ్, డ్రైన్ ఆక్రమణలపై తీసుకోవాల్సిన చర్యలపై పట్టణ ప్రణాళికాధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో జిఎంసి నుండి నిర్దేశిత భవన నిర్మాణ ప్లాన్ తీసుకోకుండా లేదా ప్లాన్ కి భిన్నంగా నిర్మాణాలు చేస్తే పట్టణ ప్రణాళిక అధికారులు సదరు నిర్మాణదారులకు నోటీసులు ఇచ్చి, చట్ట ప్రకారం కూల్చి వేయాలన్నారు. అరండల్ పేట, గుంటూరువారి తోట ప్రాంతాల్లో అనధికార కట్టాడాలను గమనించి పట్టణ ప్రణాళిక అధికారులు, కార్యదర్శులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ ప్లాన్ మంజూరుకు అనేక నిబందనలను సరళతరం చేసినప్పటికీ ప్లాన్ తీసుకోవడంలో నిర్లక్ష్యంగా ఉండే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. సచివాలయం పరిధిలో అనధికార, అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే పర్యవేక్షణ చేయాల్సిన సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు, అధికారులు ఏమి చేస్తున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేసి, విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శంకర్ విలాస్ వంతెన పనులు దృష్ట్యా ఈ నెల 9 నుండి ప్రస్తుతం ఉన్న వంతెన కూల్చివేత పనులు ప్రారంభం కానున్న నేపధ్యంలో ట్రాఫిక్ ప్రత్యామ్నాయంగా ఉన్న రోడ్లు, డ్రైన్ల ఆక్రమణల తొలగింపుపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఆక్రమణల తొలగింపు వాహనాలు రాత్రి సమయాల్లో కూడా వార్డుల వారీగా మెయిన్ రోడ్లపై పర్యటించి, ఆక్రమణలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పర్యటనలో ఏసిపి రెహ్మాన్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లికి శ్రావణ సారె





**మంగళగిరి, మేజర్ న్యూస్ :** నవులూరు రుద్రు వారి గంగమ్మ తల్లి దేవర గుడిలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని గ్రామ రుద్రు వారి గంగమ్మ తల్లిదేవర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అమ్మవారికి రుద్రు వారి ఆడపడుచులు సారె మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని శ్రీ నాగేంద్రస్వామి వారి పుట్ట తోట వద్ద నుంచి మహిళలు పసుపు, కుంకుమ, గాజులు, సారె తో ఊరేగింపుగా రుద్రు వారి గంగమ్మ తల్లి దేవర గుడి వరకు ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి సారె సమర్పించారు. గ్రామ కూడలి ప్రాంతాలలో మహిళా భక్తులు అమ్మవారి సారెకు భక్తిశ్రద్ధలతో నీరు వార పోశారు. మేళ తాళాలు, కనక తప్పెట్లు, డీజే సౌండ్లతో ఉత్సాహంగా ఊరేగింపు సాగింది. ఈ కార్యక్రమంలో రుద్రు వారి దేవర కమిటీ అధ్యక్షులు రుద్రు శ్రీనివాసరావు, కమిటీ ప్రతినిధులు రుద్రు వీర రాఘవులు, సాంబయ్య, శివ, పెద్ద సాంబయ్య, కోటేశ్వరరావు, శ్రీను, భక్తబృందం ప్రతినిధులు బత్తుల నాగరాజు, కొల్లి వెంకట రామయ్య, తోట శ్రీనివాస బాబు, వీరయ్య, వంకాయల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**యర్రబాలెంలో...**

మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెంలో ఆలా వారి గంగమ్మ తల్లి దేవర గుడిలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని ఆలా వారి గంగమ్మ తల్లి దేవర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఆలా వారి ఆడపడుచుల అమ్మవారి సారె మహోత్సవం వైభవంగా జరిగింది. జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన ఆలా వారి ఆడపడుచులు ఉత్సవంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలో మహిళలు పసుపు, కుంకుమ, గాజులు, సారె, బోల్లె ఆవులతో అమ్మవారి గుడి వరకు ఊరేగింపు నిర్వహించారు. అనంతరం మహిళలు అమ్మవారికి భక్తి శ్రద్ధలతో సారె సమర్పించి పూజలు జరిపారు. ఆలయ పూజారి గోపి పూజలు నిర్వహించారు. గ్రామ కూడలి ప్రాంతాలలో మహిళా భక్తులు అమ్మవారి సారెకు నీరు వారపోశారు. మేళ తాళాలు, కనకతప్పట్ల మధ్య ఊరేగింపు ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో ఆలా వారి గంగమ్మ తల్లిదేవర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఆలా వెంకటనారాయణ, సాంబశివరావు, కమిటీ ప్రతినిధులు ఆలా శివాజీ, శ్రీనివాసరావు, మల్లికార్జునరావు, అప్పారావు, బొల్లయ్య, అలా వారి పెద్దలు ఆలా కృష్ణ, సాంబయ్య, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్లు వద్దంటూ సంతకాల సేకరణ



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** ఆదాని విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించవద్దంటూ ఆదివారం మంగళగిరి పట్టణంలోని కొత్తపేటలో సిపిఎం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి వివి జవహర్లాల్ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు బిగిస్తే విద్యుత్ వినియోగదారులపై అదనపు భారం పడుతుందని అన్నారు. కరెంటు ఎక్కువగా కాలే సమయంలో అదనంగా యూనిట్లకు వస్తువులు చేయడం జరుగుతుందని అన్నారు. సెల్ఫోన్ రీఛార్జ్ లాగా కరెంటు కూడా రీఛార్జ్ చేసుకోవాల్సి వస్తుందని అన్నారు. ఈనెల 5వ తేదీన మంగళగిరి పట్టణంలోని విద్యుత్ కార్యాలయం వద్ద వామపక్షాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. విద్యుత్ వినియోగదారులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జగన్నాథం, కే నాగేశ్వరావు, కే వెంకటేశ్వర్ రావు, కే రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి విద్యుత్ వినియోగదారులకు దగ్గరకు వెళ్లి సంతకాలు సేకరించారు.

# ఎడారి ఓడ పుస్తక పరిచయ సాహిత్యసభ




**గుంటూరు ఈస్ట్, మేజర్ న్యూస్ :** స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం శ్రీ పద్మావతి కల్యాణ మండపం వేదికగా ఆదివారం ఉదయం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లైఫ్ టైం అచీవ్ మెంట్ అవార్డు గ్రహీత పలకలూరి శివరావు, గుంటూరు రచించిన ఎడారి ఓడ వజ్రోత్సవ జ్ఞాపిక పుస్తక పరిచయ సాహిత్య సభ జరిగింది. ముఖ్య అతిథిగా ప్రముఖ కవి గంటా మనోహర్ రెడ్డి, హైదరాబాద్, విశిష్ట అతిథిగా డాక్టర్ రావి రంగారావు, గౌరవ అతిథిగా విమల సాహితీ అధ్యక్షులు డాక్టర్ జెల్ది విద్యాధర్, రచయత ఏ. శ్రీనివాసరావు, సంఘ సేవకులు బత్తుల మురళి, ప్రముఖ రచయిత్రి తాటి కోకిల పద్మావతి, రచయత సయ్యద్ జూనీ బాషా, తుళ్లూరు సూరి బాబు, బలరాం మరియు అనేక మంది కవులు, సాహితీ వేత్తలు పాల్గొన్నారు. ముఖ్య అతిథి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పలకలూరి శివరావు సేవలు అనన్యం అన్నారు. మానవీయ విలువలను విస్మరించని మహా మూర్తి తత్వం, ధనార్జన మత్తులోకి ఆకర్షింప పడని ఆదర్శ రత్న, స్నేహ ధర్మ విధులను నరనరాన జీర్ణించుకొని సమాజాభివృద్ధి కోసం నిరంతరం తపించి కల్గిన నిరాడంబరులు పలకలూరి శివరావు అన్నారు. కవులను అతిథులను పలకలూరి శివరావు ఘనంగా సత్కరించి గౌరవించారు. సభానంతరం అతిథులకు, కవులకు విశేష అన్నప్రసాద వితరణ జరిగింది.

# మాజీ సీఎం జగన్ అరెస్టు అవుతారా.!

**– కేంద్ర మంత్రి పెమ్మసాని కీలక వ్యాఖ్యలు**
**– ఆధారాలు లేకుండా ఒక పార్లమెంట్ సభ్యుడిని అరెస్టు చేయలేం కదా**
**– ఈ స్కామ్ లో బిగ్ బాస్ ఎవరో అందరికీ తెలుసు**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** రాష్ట్రంలో జరిగిన అతిపెద్ద లిక్కర్ స్కాంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ అరెస్ట్ అయ్యే అవకాశాలు ఉన్నాయని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. ఏపీలో లిక్కర్ స్కాంప్ గత కొంతకాలం నుండి వేగవంతంగా విచారణ సాగుతోంది. లిక్కర్ స్కాంపై సిట్ కోర్టులో దాఖలు చేసిన చార్జిషీట్లో వైయస్ జగన్ పేరు ప్రస్తావించింది. ఏ ఆధారాలు లేకుండానే ఒక పార్లమెంట్ సభ్యుడిని అరెస్టు చేయలేం కదా! ఇదే పద్ధతిలో బిగ్ బాస్ ఎవరో అందరికీ తెలుసు.. అని మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. దీంతో ఆయన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. అయితే లిక్కర్ స్కాంలో అంతిమ లబ్ధిదారుగా భావిస్తున్న మాజీ సీఎం జగన్ అరెస్టుపై అధికార కూటమికి చెందిన కేంద్ర మంత్రి చేసిన వ్యాఖ్యలు కీలకంగా మారాయి. ఏపీ లిక్కర్ స్కాంపై విచారణ కీలక మలుపులు తిరుగుతోంది. దాదాపు 40 మంది నిందితులను గుర్తించిన ప్రత్యేక దర్యాప్తు అధికారులు ఇప్పటికే 12 మంది నిందితులను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఇందులో వైసీపీ కీలక నేతలు కూడా ఉన్నారు. అయితే లిక్కర్ స్కాంలో అంతిమ లబ్ధిదారుగా భావిస్తున్న మాజీ సీఎం జగన్ అరెస్టుపై అధికార కూటమికి చెందిన కేంద్ర మంత్రి చేసిన వ్యాఖ్యలు కీలకంగా మారాయి. లిక్కర్ స్కాంపై దర్యాప్తు చేస్తున్న సిట్ కోర్టులో దాఖలు చేసిన చార్జిషీటులో మాజీ సీఎం జగన్ పేరును ప్రస్తావించింది. దీంతో ఆయన అరెస్టుపై రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే ఇదే విషయాన్ని మీడియా కేంద్రమంత్రి దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన జగన్ అరెస్టుపై ప్రభుత్వ ఆలోచనను స్పష్టం చేశారు. రూ.3,500 కోట్ల మేర ప్రజాధనం దుర్వినియోగం జరిగిందని లిక్కర్ స్కాంపై ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ స్కాంపై మాట్లాడిన కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఏపీ లిక్కర్ స్కాం అందరికీ తెలిసిన బహిరంగ రహస్యమేనని చెప్పారు. ఏ ఆధారాలు లేకుండానే పార్లమెంటు సభ్యుడిని అరెస్టు చేయరు కదా? అని ఎదురు ప్రశ్నించిన కేంద్రమంత్రి చంద్రశేఖర్ ఆధారాలు లభించగానే బిగ్ బాస్ ను సైతం అరెస్టు చేస్తారని స్పష్టం చేశారు. దీంతో లిక్కర్ కేసులో బిగ్ బాస్ గా ప్రచారం జరుగుతున్న మాజీ సీఎం జగన్ అరెస్టుకు ఇంకా ఆధారాలు లభించలేదా? అన్న చర్చ మొదలైంది. ఏపీ లిక్కర్ స్కాంలో ప్రతిపక్ష వైసీపీ పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయిందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రధానంగా మాజీ సీఎం జగన్ కు కుడి, ఎడమ భుజాలుగా భావిస్తున్న ఎంపీ మిథున్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి అరెస్టుతో జగన్ కు కష్టాలు చుట్టుముట్టినట్లేనని ప్రచారం జరిగింది. అయితే తొలి చార్జిషీటులో లిక్కర్ స్కాంలో వసూలు చేసిన కమీషన్ డబ్బు మాజీ సీఎం జగన్ కు అందినట్లు సిట్ ప్రస్తావించింది. అయితే దీనికి సంబంధించిన పూర్తి ఆధారాలు సిట్ వద్ద ఉన్నాయా? లేవా? అన్నది మాత్రం స్పష్టం కాలేదు. ఇదే సమయంలో జగన్ పాత్రకు సంబంధించి ఆధారాలు ఉంటే ఆయనను నిందితుడిగా చేర్చేవారని అంటున్నారు. మరోవైపు కేంద్ర మంత్రి పెమ్మసాని వ్యాఖ్యలను పరిశీలిస్తే జగన్ పాత్రపై సిట్ ఇంతవరకు ఎలాంటి ఆధారాలు సేకరించలేదన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మొత్తానికి కేంద్ర మంత్రి పెమ్మసాని చెప్పిన ప్రకారం జగన్ అరెస్టు ఇప్పట్లో ఉండదనే విషయం అర్థమవుతోందని అంటున్నారు.

# చంద్రబాబు, గడ్కరీ ఒకరిపై ఒకరు ప్రశంసలు

**– హర్షం వ్యక్తం చేసిన తెదేపా నేతలు**
**– గడ్కరీ గ్రేట్ ప్రశంసించిన చంద్రబాబు**
**– చంద్రబాబు విజినరీ ఉన్ననేత: స్నేహ బంధాన్ని చాటుకున్న గడ్కరీ**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** మంగళగిరిలో శనివారం జరిగిన జాతీయ రహదారుల శంకుస్థాపన కార్యక్రమంలో ఆసక్తికరమైన సంఘటన చోటుచేసుకుంది. ఈ సభలోరాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మీద గడ్కరీ చాలా ప్రశంసలు కురిపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వంటి నాయకులు దేశంలోనే అరుదని కేంద్రమంత్రి గడ్కరీ కితాబు ఇవ్వడంతో తెలుగుదేశం పార్టీ నేతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో అతి పెద్ద కార్యక్రమం జరిగింది. ఏపీలో ఏకంగా రూ.5 233 కోట్ల విలువ చేసే జాతీయ రహదారుల శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు సీఎం చంద్రబాబు నాయుడుతో కలిసి కేంద్ర మంత్రి గడ్కరీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభ చాలా నిండుతనంతో కనిపించింది. గడ్కరీ చంద్రబాబు, పవన్ కళ్యాణ్, పురంధేశ్వరి, బీజేపీ ఏపీ ప్రెసిడెంట్ పీవీఎన్ మాధవ్, సోము వీర్రాజు, కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ ఇలా అంతా హాజరయ్యారు బాబు మీద గడ్కరీ పలు ఆసక్తికరమైన కామెంట్స్ : చేసి తెదేపా నేతలు సంతోషపెట్టారు. ఈ సభలో ఆసక్తిని కలిగించే విషయం ఏంటి అంటే చంద్రబాబు మీద గడ్కరీ చాలా ప్రశంసలు కురిపించడం. బాబు వంటి నాయకులు దేశంలోనే అరుదు అని గడ్కరీ కితాబు ఇచ్చారు. బాబు విజనరీ అన్నారు బాబు భవిష్యత్తు గురించి ఆలోచిస్తారు. ఆయనకు ఎంతో ముందు చూపు ఉంది అని కూడా మెచ్చుకున్నారు. బాబు వంటి నాయకుడి నాయకత్వంలో ఏపీ అభివృద్ధి పరంగా ముందూ సాగుతోందని గడ్కరీ అన్నారు గడ్కరీ గ్రేట్ అని చంద్రబాబు కొనియాడు. ఇక చంద్రబాబు తన ప్రసంగంలో గడ్కరీని పొగిడారు. గడ్కరీ ఏపీకి ఎంతో చేశారు అన్నారు. ఆయన కేంద్ర జలవనరుల శాఖ మంత్రిగా ఉన్నపుడు పోలవరానికి చేసిన ఉపకారం మరచిపోలేమని అన్నారు. ఇక ఏపీకి ఎన్నో రోడ్లు ఆయన ఇచ్చారని దేశంలో అనేక రోడ్లు సకాలంలో పూర్తి కావడానికి కూడా గడ్కరీ సమర్ధత కారణం అన్నారు. ఇలా బాబు సైతం గడ్కరీని ఆకాశానికి ఎత్తేశారు.

**గడ్కరీతో బాబు బంధం :** బీజేపీలో చంద్రబాబుకు దోస్తులు చాలా మంది ఉన్నారు. గతంలో అయితే వాజ్ పేయ్ ఎల్ కే అద్వానీ బాబుని మెచ్చుకునేవారు. ఆ తరువాత చూస్తే రాజ్ నాథ్ సింగ్ గడ్కరీ వంటి నేతలతో బాబుకు మంచి సాన్నిహిత్యమే ఉంది ఇక మోడీ జాతీయ రాజకీయాల్లోకి వచ్చిన తరువాత బాబు ఆయనతోనూ బాగానే చెలిమి చేస్తూ వస్తున్నారు. అలాగే అమిత్ షాతోనూ బాబు తన స్నేహాన్ని చాటుకుంటూ వస్తున్నారు అయితే మొదటి నుంచి మాత్రం గడ్కరీ వంటి నేతలతో బాబు బంధం ప్రత్యేకంగా ఉంటూ వస్తోంది. ఒక విధంగా వీరంతా సమకాలీన రాజకీయ నాయకులు కావడం విశేషంగా ఉంది. అందుకే స్నేహాలు కలిశాయని అనుకోవాలేమో. ఇక దేశంలో చూస్తే మోడీ హవా సాగుతోంది. బీజేపీలో ఆయన మాటకు తిరుగులేకుండా పోతోంది. ఈ క్రమంలో 75 ఏళ్ళకు తప్పుకోవాలని ఆర్ ఎస్ ఎస్ మాటలు నాకూ మంచి రోజులు వస్తాయని గడ్కరీ ఈ మధ్యనే ఇస్తున్న ప్రకటనలు ఇవన్నీ చూసినపుడు బాబు గడ్కరీ పరస్పర పొగడ్తలు మీద సైతం చర్చ సాగుతోంది ఏది ఏమైనా బీజేపీ మొత్తం నాయకులతో బాబుకు మంచి రిలేషన్స్ ఉండడం ఆయన రాజకీయ చాతుర్యానికి నిదర్శనం అని పలువురు తెదేపా నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# అమరావతి రాజధాని రైతులు నష్టపోవడానికి సిద్ధంగా లేరు

**– జె.కె.ఆర్.ఆధ్వర్యంలో 36వ రోజుకు చేరిన రిలే నిరసన దీక్ష**



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** తాడికొండ నియోజకవర్గం పరిధిలోగల నిడుముక్కల గ్రామంలో జెకెఆర్ ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా గత 36రోజుల నుంచి ఎండనక వానక లెక్క చేయకుండా రిలే నిరసన దీక్ష కార్యక్రమం జరుగుతుంది. ఈ సందర్భంగా జెకెఆర్ మాట్లాడుతూ భూ సమీకరణ పేరిట అమరావతి రాజధాని రైతులను నమ్మించి, మభ్యపెట్టి లేనిపోని ఆశలు కల్పించి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు 40 సంవత్సరాల నుంచి ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఏనాడూ కూడా ఆయన ప్రజలకు మంచి చేసింది లేదని అన్నారు. అప్పనంగా రైతుల భూములు ఆక్రమించి ఆన్లైన్లో రియల్ ఎస్టేట్ పేరిట వ్యాపారం చేయడం సమంజసం కాదని ఆంధ్ర రాష్ట్ర సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు నిడుముక్కల గ్రామంలో వారి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో అన్నారు. ల్యాండ్ పూలింగ్ పేరిట వారు ఇచ్చే ఎకరం భూమిలోనే పావు ఎకరం (25 సెంట్లు) భూమి అభివృద్ధి చేసి రిటర్న్ ఇస్తానని పదేళ్ల క్రితం తీసుకున్న భూములు నేటికీ అభివృద్ధి చేయకపోవడం ఆయన మోసపూరిత విధానాలకు నిదర్శనం అని జంజనం కోటేశ్వరరావు అన్నారు. భూ సమీకరణ కోసం రైతుల అందజేసిన భూమిలో రైతులకు కేటాయించిన 25 సెంట్లు మినహాయించి మిగిలిన 75 సెంట్లు భూమిని ప్రభుత్వం పేరిట చేజిక్కించుకొని అభివృద్ధి పేరిట పలు వ్యాపార సంస్థలకు కట్టబెట్టిన నేటికీ అనుకున్న లక్ష్యాలు నెరవేర్చలేదని ఇప్పటికైనా సీఎం చంద్రబాబు నాయుడు మోసపూరిత వాగ్దానాలు కట్టబెట్టి మొదటి విడతలో ల్యాండ్ పోలింగ్ పేరిట తీసుకున్న భూములను వెనక్కి తీసుకొని మీడియా సమావేశం ద్వారా ఏర్పాటు చేసి ఎవరెవరికి కట్టబెట్టారు లెక్క తేల్చాలి అని తెలపాలని ఆయన అన్నారు. రెండవ ల్యాండ్ పూలింగ్ లో రైతుల వద్ద నుండి భూములు తీసుకోవాలనే ఆలోచనలను విరమించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి విజ్ఞప్తి చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పులింగ్ పేరిట రైతుల భూములు కోల్పోవడానికి సిద్ధంగా లేరని ఆంధ్ర రాష్ట్రసమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు స్పష్టం చేశారు. గతంలో కూడా వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు ఐదు సంవత్సరాలు రాష్ట్ర ప్రజలకు ఆయన చేసింది ఏమీ లేదని అన్నారు అధికారంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానులు పేర్లు చెప్పి ప్రజలను మోసం చేశారని తెలిపారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన ప్రజల గురించి రైతుల గురించి ఆలోచించే ఏ పార్టీ కూడా లేదని తెలిపారు. ఇప్పటికైనా మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తన తప్పును తెలుసుకొని సరిదిద్దుకుంటే మంచిదని తెలిపారు. ప్రభుత్వం తలపెట్టిన ల్యాండ్ పూలింగ్ విధానాలను వ్యతిరేకంగా తాడికొండ మండలంలోని నిడుముక్కల గ్రామంలో ప్రారంభించిన రిలే నిరసన దీక్షలు 36 వ రోజుకు చేరుకున్నట్లుగా ఆయన తెలిపారు. రాజధాని రైతులు రిలే నిరసన దీక్షకు మద్దతు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. రాజధానికి అమరావతి అని పేరు పెట్టినందుకు ఆ అమరావతిలో ఉన్న పరమశివుడు మూడో కన్ను తెరిచి చూడగా వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు మూడు రాజధానులు అని మభ్యపెట్టినందుకు ఆ పరమశివుడి క్రోధానికి గురై 11 నెంబర్ల వద్ద ఆగిపోయారు అని తెలియజేశారు. ఇదే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ల్యాండ్ పుల్లింగ్ పేరుతో రైతులను మోసం చేస్తే ఆ పరమశివుడి ఆగ్రహానికి గురికావడం తథ్యం అని తెలియజేశారు.

# సిపిఐ జిల్లా మహాసభల్ని జయప్రదం చేయండి : జంగాల అజయ్ కుమార్



**గుంటూరు మేజర్ న్యూస్ :** సిపిఐ జిల్లా 26వ మహాసభలు ఆగస్టు 17, 18 తేదీల్లో గుంటూరులో నిర్వహించనున్న నేపథ్యంలో సభలు విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం కొత్తపేటలోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆగస్టు 17న స్థానిక బిఆర్ స్టేడియం నుంచి కొత్తపేట విజయ టాకీస్ వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం అక్కడే బహిరంగ సభ జరగనుండగా, ఇందులో వేలాది మంది కార్యకర్తలు, సానుభూతిపరులు పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఆగస్టు 18న మల్లయ్య లింగం భవన్, వి. ఎస్. కే హాలులో ప్రతినిధుల సభ జరుగుతుందని చెప్పారు. ఈ రెండు రోజుల సభల్లో రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ, సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు సహా పలువురు రాష్ట్ర, జిల్లా నేతలు పాల్గొననున్నట్లు వెల్లడించారు. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి జరిగే మహాసభల్లో పార్టీ పురోగతి, కార్మిక, కర్షక, ఉద్యోగ రంగ సమస్యలపై చర్చించనున్నట్లు తెలిపారు. మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మత రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని, దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. ఈ మహాసభల జయప్రదానికై ప్రత్యేకంగా గోడప్రచార పత్రికలు విడుదల చేసినట్లు తెలిపారు. సిపిఐ నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్ మాట్లాడుతూ విద్యుత్ స్మార్ట్ మీటర్లను ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ గుంటూరులో ఇప్పటికే ప్రజా కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. ఆగస్టు 5న లిబర్టీ థియేటర్ ఎదురుగా ఉన్న విద్యుత్ కార్యాలయం వద్ద వామపక్ష, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీ ధర్నా జరగనున్నదనీ, ప్రజలంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కోట మాల్యాద్రి, మేడా హనుమంతరావు, షేక్ వలి,జిల్లా సమితి సభ్యులు జంగాల చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న బదిలీ కార్మికులు, ఎం బుక్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య అన్నారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ మంగళగిరి కమిటీ ఆధ్వర్యంలో ఎం బుక్ కార్మికులు, బదిలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఆదివారం నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చెంగయ్య మాట్లాడుతూ కాంట్రాక్టర్ కార్మికుల వేతనాలను దోపిడీ చేస్తున్న విధానాన్ని నిరసిస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. వాస్తవంగా రూ. 15వేల వేతనం ఇవ్వాల్సి ఉండంగా కాంట్రాక్టర్ రూ 5వేలు తీసుకొని కార్మికులకు రూ. 10 వేలను ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. ఈ విధంగా ఒక్కొక్క కార్మికునికి రూ. 5వేలు దోపిడీ చేస్తున్నారని అన్నారు. ఈ విధంగా నెలకు లక్షలాది రూపాయలు, సంవత్సరానికి కోటి రూపాయలు పైన దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. ఈ విషయాన్ని కార్పొరేషన్ అధికారులు దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో నిరసన కార్యక్రమం చేపట్టాల్సి వచ్చిందని అన్నారు. పండుగ రోజుల్లో కూడా సెలవులు ఇవ్వడం లేదని అన్నారు. పీఎఫ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వేతనం కార్మికుల బ్యాంక్ అకౌంట్లో వేయాలని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ, ఎస్ గణేష్, ఫెడరేషన్ నాయకులు పుణ్యవతి, సిఫార, రజిని, ఎయిమ్స్ వర్కర్స్ అండ్ యూనియన్ నాయకులు కే బుజ్జి బాబు, జి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పాఠశాలలో రాజకీయాలకు నో ఎంట్రీ

**– ప్రభుత్వం తాజా నిర్ణయం**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :**
రాష్ట్రంలో పాఠశాలలకు సంబంధించి కూటమి ప్రభుత్వం సరికొత్త నిర్ణయం తీసుకుంది. ఇకనుంచి పాఠశాలల్లో రాజకీయాలకు నో ఎంట్రీ అని స్పష్టం చేసింది. పాఠశాలల్లో రాజకీయ పార్టీల గుర్తులు, వస్తువుల ప్రదర్శనను నిషేధించింది. ఈ మేరకు ఉత్తర్వులు విడుదల చేసింది. పాఠశాల ఆవరణలోకి తల్లిదండ్రులు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు తప్ప ఏ ఇతర అనధికారిక వ్యక్తులను అనుమతించరాదని ఆదేశాలు ఇచ్చింది. ఈ రూల్ ఈరోజు నుంచే అమల్లోకి రానున్నట్లు స్పష్టం చేసింది. కూటమి ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయంతో విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.
విద్యార్థుల విషయంలో ఏపీలోని కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై పాఠశాలల్లో రాజకీయ పార్టీల గుర్తులు, వస్తువుల ప్రదర్శనను నిషేధించింది. పాఠశాలల్లో రాజకీయాలకు నో ఎంట్రీ అని ఉత్తర్వులు జారీ చేసింది. పాఠశాల ఆవరణలోకి తల్లిదండ్రులు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు తప్ప ఏ ఇతర అనధికారిక వ్యక్తులను అనుమతించరాదని ఆదేశాలు ఇచ్చింది. బయటి విద్యార్థులతో ఇతర వ్యక్తులు ఫోటోలు దిగడం కూడా నిషేధం అని పేర్కొంది. ఈ మేరకు జీవో విడుదల చేసింది.
మరోవైపు ఏపీ ప్రభుత్వం స్కూల్ విద్యార్థుల కోసం విద్యా హక్కు చట్టం ప్రకారం ఒక పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ మేరకు విద్యార్థులకు ట్రాన్స్ పోర్ట్ అలవెన్స్ అందిస్తోంది. నెలకు రూ. 600 చొప్పున ప్రభుత్వం ఇస్తోంది. అలాగే మొత్తం 10 నెలలకు గాను రూ. 6 వేలు అందించనుంది. ఈ మేరకు ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది

# కొలకలూరులో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**తెనాలి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొలకలూరు జిల్లా పరిషత్ హై స్కూల్ పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆదివారం ఆత్మీయ కలయిక నిర్వహించారు. 1976–77 బ్యాచ్‌కి చెందిన విద్యార్థులు స్నేహితుల దినోత్సవం రోజు తమ స్నేహితులను కలుసుకోవడం చాలా ఆనందకరంగా ఉందని, వారు తాము చేసిన అల్లరిని గుర్తు చేసుకుంటూ అప్పటి తరగతి గదిలో కూర్చొని మురిసిపోయారు. తమ వంతుగా పాఠశాల అభివృద్ధికి కృషిచేస్తామని సంకల్పించారు. 47 సంవత్సరాల నాటి విద్యార్థులంతా ఒకచోట చేరి ఆత్మీయ కలయిక నిర్వహించడం అభినందనీయమని వక్తలు కొనియాడారు. తమతో పాటు చదివిన సహ విద్యార్థులలో జీవన గమనంలో అశువులు బాసిన కొందరు సహ విద్యార్థులకు శ్రద్ధాంజలి ఘటించారు. పూర్వ విద్యార్థుల గురువులైన గింజుపల్లి కోటేశ్వరరావు, గోపరాజు ఉమాదేవి,తన్నీరు సుబ్బారావులను పూర్వ విద్యార్థులంతా ఘనంగా సత్కరించారు. ఈ అపూర్వ సమ్మేళనానికి సి హెచ్.సాంబయ్య, చిటుమడుగుల భాస్కరరావు కన్వీనర్ గా వ్యవహరించారు. పూర్వ విద్యార్థులు పాలేటి నటరాజు, గుంటుపల్లి రవీంద్ర బాబు,నీలం శ్రీనివాసరావు,గొడవర్తి శ్రీనివాసమూర్తి,బ్రహ్మ జ్యోశ్యుల వెంకటరమణ, గోపరాజు నరసింహారావు, డాక్టర్ తాడిబోయిన సాంబశివరావు, వనజ ,పద్మశ్రీ, ఉషా రాణి ,గరికపాటి ఉమా కుమారి, భాస్కరుని వెంకటరమణమ్మ మరియు వావిలాల ఉదయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పార్క్‌ను తలపిస్తున్న పెనుమాక హిందూ స్మశానవాటిక

**– దాతల సహకారంతో స్మశాన వాటికలో సకల సదుపాయాలు**
**– ఆఖరి మజిలీల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహణ**





**మంగళగిరి,మేజర్ న్యూస్:** ఎటువైపు చూసినా అందమైన పూల చెట్లు... కాళ్లకు మట్టి అంటకుండా తివాచీ పరిచినట్లు సిమెంటు రోడ్లు... అక్కడక్కడ విగ్రహాలు... సుమారు ఎకరం విస్తీర్ణంలో పరుచుకున్న పచ్చదనం. ఆ ప్రదేశాన్ని దూరంగా ఉండి చూస్తే ఇదేదో ఉద్యానవనం అనుకుంటారు. కానీ అది స్మశాన వాటిక. బృందావనాన్ని తలపిస్తున్న ఈ స్మశాన వాటిక మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి పెనుమాక లో ఉంది. గత కొన్నేళ్ల క్రితం ఎటువంటి కనీస సౌకర్యాలు లేక లోప భూయిష్టమైన ఈ స్మశాన వాటిక నేడు ఉద్యానవనంగా మారింది. ఈ స్మశాన వాటికకు వెళ్లాలంటే ఇంతకు ముందు ముక్కు మూసుకుని వెళ్లాల్సి వచ్చేది. దుర్గంధ భరితమైన వాతావరణాన్ని తలపింపజేసే ఒకనాటి పెనుమాక హిందూ స్మశాన వాటిక దాతల సహకారంతో సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకుంది. సుమారు రూ. 50 లక్షల వ్యయంతో స్మశాన వాటికను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. జోరున వర్షం కురిసినా దహన సంస్కారాలు చేసుకునేందుకు వీలుగా ఏర్పాట్లు చేశారు. అంత్యక్రియల్లో భాగంగా మృతుల బంధువులు గుండ్లు, గడ్డాలు తీసే గది, అస్థికలు భద్రపరుచుకునే గది, సామాన్లు గది, స్త్రీలు గాజులు, చాటలు పంచుకునే గదితో పాటు ప్రత్యేక స్నానాల గది, విశ్రాంతి గది, కర్మకాండల గది, స్త్రీలు, పురుషులకు వేరు వేరుగా మరుగుదొడ్లు, మృతుల బంధువులు నిద్ర చేసేందుకు, అద్దె ఇళ్ల వారు శవాన్ని ఉంచేందుకు గదులు, చివరకు కట్టెలకు సైతం గదిని స్మశాన వాటికలోనే ఏర్పాటు చేశారు. ఆఖరి మజిలీల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఈ స్మశాన వాటికను నిర్వహిస్తోన్నారు. మృతుల దహన సంస్కారాలకు రూ. 6వేలు, గుంత తీసి పూడ్చి నందుకు రూ. 3వేలు, ఏసీ మార్చురీ బాక్సుకు రూ. 1500/–లుగా నిర్ణయించి ఆ మేరకు బోర్డులు సైతం ఏర్పాటు చేశారు. దాతల సహకారంతో ఈ స్మశాన వాటికను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.

## సత్తెనపల్లిలో ఘనంగా స్నేహితుల దినోత్సవం

**– 1982 – 84 ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ విద్యార్థుల కలయిక**





**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** పట్టణంలోని కార్తికేయ రెసిడెన్సీలో ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నారు. 1982బి84 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించారు. ఈ కార్యక్రమానికి రాజారపు శివ నాగేశ్వరరావు అధ్యక్ష వహించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి తోక రాజా వెంకటాద్రి మాట్లాడుతూ ఆపదలో అవసరాన్ని, బాధలో మనసుని తెలుసుకొని సహాయపడేవాడే, నిజమైన స్నేహితుడు అన్నారు. మన సహాయం ఎప్పుడూ ఒకరు కడుపు నింపేలా ఉండాలి కానీ, మన అవసరం ఇంకొకరి కడుపు కొట్టేలా ఉండకూడదన్నారు. 39 సంవత్సరాల తర్వాత మళ్లీ చిన్ననాటి స్నేహితులు కలుసుకోవడం చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ముఖ్య అతిథిగా ఎం వి సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అన్నం మురళి, గన్నమనేని శ్రీనివాస రావు, ఆంకాళ్ల వెంకటేశ్వరరావు, డోకిపర్తి సత్యనారాయణ, షేక్ అబ్దుల్ రహీం, ఖాజా వలి, షేక్ గౌస్, ఏఇజ్కేల్, చెరుకూరి శ్రీనివాసరావు, రామ జోగి, డోరెడ్ల తిరుపతిరావు, కె. వి సుబ్బారావు, చింత గింజల సత్యనారాయణ, జింక నాగేశ్వరరావు, నారాయణ, పులి మల్లయ్య, పెరుమాళ్ళ పెద్ద శ్రీనివాసరావు, పెరుమాళ్ళ చిన్న శ్రీనివాసరావు, పోస్టుల్ మాబు, పిచ్చిరాజు, గంగదారి వెంకటేశ్వరరావు, వేణు మాస్టారు తదితరులున్నారు.

## లాటరీ టికెట్లు విక్ర్రయిస్తున్న ఇరువురు వ్యక్తులు అరెస్టు


**– రూ. 9630లు స్వాదీన్ స్వాధీనం**

**గుంటూరు ఈస్ట్ క్రైం, మేజర్ న్యూస్ :** లాలపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పట్నంబజార్ తమిళనాడు బ్యాంకు ఎదురు సందులో లాలాపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పట్నం బజార్, లాటరీ టికెట్లు విక్రైస్తున్న కూరపాటి రంగారావు, మునావత్ గునియా అను ఇరువురు వ్యక్తులను లాలా పేట పోలీసులు అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి Rs. 9630/– రూపాయలు నగదు, లాటరీ స్లిప్స్ బుక్ ను తదుపరి దర్యాప్తు నిమిత్తం స్వాధీన పర్చుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజలు జగనన్నకు అండగా ఉండాలి

**పెదనందిపాడు, మేజర్ న్యూస్ :**

ప్రజలకు మేలు చేసే నాయకుడు, అందరికి సంక్షేమ పథకాలు ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి కి అండగా ఉండాలని వైసీపీ మండల కన్వీనర్ షేక్ ఖాసీం పీరా అన్నారు. ఆదివారం సాయంత్రం మండల పరిధిలోని కత్రపాడు గ్రామం లో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఖాసీం పీరా మాట్లాడుతూ జగనన్న ను, మన పార్టీ నాయకులను ఇబ్బంది పెడుతూ కేసులు పెడుతున్నారని అటువంటి వాటికీ వైసీపీ నాయకులు, కార్యకర్తలు బేదరని, బయపడరని అయన అన్నారు. బాబు అధికారం లోకి వచ్చిన నాటి ప్రజలకు చేసింది ఏమి లేదని, అబద్దపు హామీలు ఇచ్చి గెలిచాడని, గెలిచిన నాటి అప్పటి నుండి పాలన గాడి తప్పిందని తెలిపారు. గ్రామం లో ఇంటింటికి తిరుగుతూ బాబు చేసిన మోసాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో చెరుకూరి సాంబశివరావు, జెట్టి శ్రీనివాసరావు, బోలినేని ఫ్రాన్సిస్, పెద్ది సాయి, వాణి, లింగరాజు, చిన్నకేశవులు, కురేటి భూషయ్య, దివ్వి నాగయ్య, దాసరి పద్మారావు, ఎమ్ రవి, అల్లడి వెంకటేశ్వర్లు, గేరా గణేష్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఆగమేఘాలమీద నిషేధాజ్ఞలు ఎందుకు : పులిమల రూబెన్




**మాచర్లప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో రాజకీయ నాయకులకు ప్రవేశం లేదని రాష్ట్ర ప్రభుత్వం ఆగమేఘాల మీద నిషేధాజ్ఞలు విధించి జీవో జారీ చేయడం ఏమిటని ఆమ్ ఆద్మీ పార్టీ పల్నాడు జిల్లా కన్వీనర్ పులిమల రూబెన్ ప్రశ్నించారు. సోమవారం ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని జాతీయ స్థాయిలో ఆమ్ ఆద్మీ పార్టీ సర్క్యులర్ జారీ చెయ్యడంజరిగిందని, ఇందులో భాగంగా పాఠశాలను సందర్శించి అక్కడ ఉన్న లోపాలను గుర్తించి సరి చేయవలసిన బాధ్యత గల ప్రజాప్రతినిధులకు కూడా అవకాశం లేకుండా చేశారన్నారు. ఇల్లిల్లు తిరిగి మంచి ప్రభుత్వం అని చెప్తున్న కూటమి ప్రభుత్వం తమ విద్యా విధానాలను తామే వాలంటీర్ గా చూపించాల్సింది పోయి చూడాలనుకున్న వారిని రానివ్వొద్దంటు నిషేధాజ్ఞలు జారీ చేయడం ఎంతవరకు సమంజసమో పాఠశాలల డైరెక్టర్ విజయరామ రాజు తెలియజేయాలని కోరుతున్నామన్నారు. వాస్తవంగా విద్యార్థుల సంఖ్యకు సరిపడా ఉపాధ్యాయులు లేకపోవడంతో పిల్లల తల్లి దండ్రులు ప్రైవేట్ పాఠశాలలను ఆశ్రయిస్తున్నారని అన్నారు. త్రాగడానికి మంచినీటి సదుపాయం లేని పాఠశాలలు పశ్చిమ పల్నాడు ప్రాంతంలో చాలానే ఉన్నాయని, గత ప్రభుత్వ హయాం లో ఏర్పాటు చేయబడ్డ ఆర్ఓ వాటర్ ప్లాంట్లు పనిచెయ్యక మూలన పడివునాయని, అక్కడ నీటి అవసరాలు పాఠశాల సిబ్బందే చూసుకోవలసిన పరిస్థితి దాపురించిందన్నారు. ఎవరినీ పాఠశాల సందర్శనకు అనుమతించ కుండా నిరాకరించే శక్తి మీకున్నప్పుడు విద్యార్థుల హక్కుల పరిరక్షణతో పాటు వారికి సకల సౌకర్యాలు సమకూర్చే బాధ్యత కూడ మీపై ఉందన్న విషయం మర్చిపోకూడదని అన్నారు. పాఠశాల లోపల మీరు ఆంక్షలు విధించగలరేమో గానీ బయట మీవల్ల కానీ పనన్నది ఎంత నిజమో లోపలి విషయాలు ఎలాగైనా బయటకు తెలుస్తాయన్నది కూడ అంతే నిజమని అన్నారు. కనుక మీరు దాచాలనుకున్నదేది దాగదు. సామాన్య ప్రజల బిడ్డల పట్ల శ్రద్ధ వహించి అన్ని సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యాబోధన జరిగే విధంగా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆమ్ ఆద్మీ పార్టీ పల్నాడు జిల్లా కన్వీనర్ పులిమల రూబెన్ డిమాండ్ చేశారు.

## అన్యాయాన్ని ఎదిరించే ఆయుధంగా జర్నలిస్ట్ ఉండాలి







**తెనాలి, మేజర్ న్యూస్ :** జర్నలిస్టులు కలం దీపంలా ఉండి పది మందికి వెలుగులు పంచాలని తెనాలి మండల తహశీల్దార్ కె. వి. గోపాలకృష్ణ అన్నారు. స్థానిక కొత్తపేటలోని శ్రీ తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ సి. ఆర్, మీడియా అకాడమీ ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపియుడబ్ల్యూజె) తెనాలి నియోజకవర్గశాఖ సహకారంతో గుంటూరు జిల్లాలోని గ్రామీణ విలేకర్లకు రెండు రోజుల పునశ్చరణ తరగతుల ముగింపు సమావేశం సందర్భంగా ఆదివారం సాయంత్రం జరిగిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సభకు ఆంధ్రప్రదేశ్ సి. ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్కుమార్ అధ్యక్షత వహించగా ఏపియుడబ్ల్యూజె తెనాలి అధ్యక్షుడు చందు సుబ్బారావు సభను నిర్వహించారు. గోపాలకృష్ణ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ జర్నలిస్టుల కలం అన్యాయాన్ని ఎదిరించే ఆయుధంగ పనిచేయాలన్నారు. పరిశోధన చేసి సమస్యలను వెలికితీసి వాటి పరిష్కారానికి కృషిచేసేదే అసలైన జర్నలిజం. జర్నలిస్టుల కలం నుండి జాలువారే వార్తలు, వ్యాసాలు పేదవాడికి ఉపయోగపడాలి. జర్నలిస్టుల మేధస్సు నుండి పుట్టిన ప్రతి ఆలోచన సమాజానికి ఉపయోగపడినప్పుడే జర్నలిస్టుల విలువ మరింత పెరుగుతుందని ఎమ్మార్వో గోపాలకృష్ణ అన్నారు. సభకు అధ్యక్షత వహించిన అలపాటి సురేష్ కుమార్ మాట్లాడుతూ జర్నలిజం అంతిమ ప్రయోజనం ప్రజా ప్రయోజనం కావాలన్నారు. గుంటూరు జిల్లాలోని గ్రామీణ విలేకర్లకు రెండురోజుల పునశ్చరణ తరగతులను తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ సి. ఆర్. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో తెనాలి విజయవంతంగా జరిగాయని ఈ స్ఫూర్తితో రాష్ట్రంలోని పలు జిల్లాలో ఇటువంటి పునశ్చరణ తరగతులను నిర్వహిస్తామని అన్నారు. ఏపియుడబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షుడు ఐ. వి. సుబ్బారావు మాట్లాడుతూ ఒకప్పుడు రాష్ట్రంలో జర్నలిస్టులకు 23 వేలకు పైచిలుకు గుర్తింపు కార్డులు ఉండేవని అవి 9 వేలకు పడిపోవడం శోచనీయమన్నారు. జర్నలిస్టులకు గుర్తింపు కార్డులు ఇస్తే బస్సుల్లో తిరగాలనేది మా అభిమతం కాదు. ఆర్యోగ్య బీమా కార్డులకు అర్హత పొందాలంటే కచ్చితంగా గుర్తింపు కార్డు అవసరం, గుర్తింపు కార్డులు ఇవ్వడానికి విధివిధానాలతో కూడిన జీ. వో. ను ప్రభుత్వం విడుదల చేసినప్పటికీ ఇంకా ఆమోదించలేదు. అందువల్ల ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఏపియుడబ్ల్యూజె ఆధ్వర్యంలో ఈ నెల 5వతేదీన జరగనున్న కార్యక్రమంలో సంఘ సభ్యులంతా పాల్గొని జర్నలిస్టుల హక్కుల సాధనకు మద్దతునివ్వాలని అన్నారు. ఇంకా జర్నలిస్టులకు గృహాలతో కూడిన స్థలాలు, బీహార్లో మాదిరిగా పెన్షన్ సౌకర్యం ఇత్యాది అనేక హక్కుల సాధనకై ప్రభుత్వతో సంప్రదిస్తున్నట్లు ఐ. వి. సుబ్బారావు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయుడు బొల్లిముంత కృష్ణకు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సి. ఆర్. మీడియా అకాడమీ కార్యదర్శి మణిరామ్, ఏపియుడబ్ల్యూజె పూర్వ ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, రాష్ట్ర కార్యదర్శి విద్యాధర మురళి, ఏ.పి ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు ఏచూరి శివ, జిల్లా అధ్యక్షుడు ఎస్. ఎన్. మీరా, కార్యదర్శి కె. రాంబాబు, గణేష్ యుత్కు చెందిన వీరవల్లి మురళి, సీనియర్ పాత్రికేయుడు బొల్లిముంత కృష్ణ తదితరులు ప్రసంగించారు. కార్యదర్శి ఎం. గోపీచంద్, మార్కాండేయులు, దీపాల సాయి, మురళీ, సుధాకర్, శరత్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో శిక్షణపొందిన పాత్రికేయులందరికీ అకాడమీ సర్టిఫికెట్లను అందించింది.

**ఆదివారం జరిగిన శిక్షణా తరగతులు....**

రెండు రోజులలో మొత్త ఏడు అంశాలలో ఈ పునశ్చరణ తరగతులు జరిగాయి. కాగా ఆదివారం ఉదయం జరిగిన తరగతులలో ఆంధ్రజ్యోతి పశ్చిమగోదావరి జిల్లా ఎడిషన్ ఇన్చార్జ్ దేవగళ్ళ రామకృష్ణ 'విలేకర్ల నుంచి డెస్క్ ఏం కోరుకుంటుంది అనే అంశంపై ప్రసంగించగా, సీనియర్ పాత్రికేయుడు డి. సోమసుందర్ గ్రామీణ వార్తలు, కథనాలు అనే అంశంపై ప్రసంగించారు. తదుపరి ఆంధ్రజ్యోతి తూర్పుగోదావరి జిల్లా డిప్యూటీ న్యూస్ ఎడిటర్ బి, హెచ్. వి. మంగేష్ 'పత్రికా భాష–మెళకువలు' అనే అంశంపై ప్రసంగించారు. భోజన విరామం అనంతరం జరిగిన కార్యక్రమంలో విశాలాంధ్ర వర్కింగ్ ఎడిటర్ అజయ్ 'స్మార్ట్ రిపోర్టింగ్' అనే అంశంపై ప్రసంగించారు. కాగా ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన విలేకరులు పాల్గొన్నారు.

## ప్రజా సాంస్కృతికోద్యమ కేతనం పివి రమణ

**– రమణకు సువర్ణ కంకణ ధారణ, గద్దర్ అవార్డు ప్రధానం**
**– కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ, ప్రజా గాయకుడు జయరాజ్**

**గుంటూరు మేజర్ న్యూస్ :**

పాతిక సంవత్సరాలుగా పాటే ప్రాణంగా జీవన గమనాన్ని సాగిస్తున్న ప్రజావాగ్యయకారుడు పివి రమణ తెలుగు సాంస్కృతి కోద్యమ జయకేతనమని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ, ప్రజా గాయకుడు, ప్రముఖ కవి జయరాజ్ పేర్కొన్నారు. సంస్కృతి (సంగీత, సాహిత్య, నృత్య, నాటక సంస్థ), అమరావతి ఉద్యమ సమితి జేఏసీ సంయుక్త ఆధ్వర్యంలో ప్రజా గాయకుడు పివి రమణ తన సమాజ హిత పాటల ప్రస్థానం 25 సంవత్సరాలుగా సాగిస్తున్న సందర్భంగా స్థానిక బ్రాడీపేట సిపిఎం కార్యాలయం కొరటాల సమావేశ మందిరంలో రమణ వెంకటలక్ష్మి దంపతులను ఘనంగా సత్కరించారు. అమరావతి పరిరక్షణ సమితి అధ్యక్షులు పివి మల్లికార్జునరావు సభకు అధ్యక్షత వహించగా వేమూరి శాసనసభ్యులు నక్క ఆనందబాబు మాట్లాడుతూ అమరావతి ఉద్యమం బలపడటంలో తన సంస్కృతిక దళం ద్వారా పివి రమణ ఎంతగానో కృషి చేశారన్నారు. ప్రముఖ కవి జయరాజ్ మాట్లాడుతూ ఉద్యమాలకు ఊపిరిలూదేది ప్రజా కళాకారులేనన్నారు. ప్రజల హృదయాలను తన గానంతో తట్టి లేపిన ప్రజా గాయకుడు




పివి రమణ అని ప్రశంసించారు. కార్యక్రమంలో సర్రాజు బాలచందర్, డాక్టర్ పోలే ముత్యం, బాలస్వామి, విప్లవ కుమార్, నూతలపాటి కాళిదాసు, పలువురు కవులు, కళాకారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గాయకులు ఆలపించిన చైతన్య గీతాలు అలరించాయి.

# వైకాపా హయాంలో మద్యం కుంభకోణంలో వేల కోట్లను కొల్లగొట్టారు

**– కల్తీ మద్యంతో ప్రజల ధన, మాన, ప్రాణాలతో ఆడుకున్నారు**
**– సమాచార, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి**



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో మద్యపాన నిషేధం చేస్తామని ప్రగల్భాలు పలికిన గత వైసీపీ నేతలు మద్యపాన నిషేధం చేయకపోగా మద్యం కుంభకోణంలో వేల కోట్లను కొల్లగొట్టారని రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఆదివారం మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఏపీ తీసుకువచ్చిన మద్యం విధానంతో పక్కరాష్ట్రాల్లో అమ్మకాలు తగ్గాయని ఆ రాష్ట్రాల్లోని అధికారులు తెలియజేస్తున్నారని.. ఏపీలో నాణ్యమైన మద్యం దొరకడంతో గత ప్రభుత్వంలోలా పక్క రాష్ట్రాల నుండి మన రాష్ట్రానికి దొంగచాటుగా మద్యం తీసుకు వచ్చే పరిస్థితులు పోయాయని తెలిపారు. మద్యపాన నిషేధం చేస్తానన్న వైసీపీ నేతలు మద్యపాన నిషేధం చేయకపోగా మద్యం కుంభకోణంలో వేలకోట్లను కొల్లగొట్టారని విమర్శించారు. కల్తీ మద్యంతో ప్రజల ధన, మాన, ప్రాణాలతో ఆడుకున్నారన్నారు. కమీషన్లకోసం దేశంలో ఎక్కడా లేని బ్రాండ్లను అందుబాటులోకి తెచ్చి దండుకున్నారని, డబ్బుకోసం కోసం పేద ప్రజల ప్రాణాలతో ఆడుకోవడం అత్యంత హేయమైన చర్య అన్నారు. వైసీపీ హయాంలో ఏదైతే బ్రాండ్ లు తీసుకు వచ్చారో.. ఆ బ్రాండ్ ల మద్యం తాగి దాదాపు 30 వేల మందికి పైగా మరణించారని సర్వేలు తెలియజేస్తున్నాయని, ఇంతకంటే దారుణమైన పని దేశంలో ఏ ప్రభుత్వం చేసి ఉండదన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో ఎప్పుడూ వినని బ్రాండ్స్.. త్రిబుల్ ఎక్స్, త్రిబుల్ ఆర్, బూమ్ బూమ్ లాంటి పిచ్చి బ్రాండ్లను తయారు చేసి ప్రజల ప్రాణాలతో ఆడుకున్నారని, మద్యపాన నిషేధం చేయకపోగా అప్పటికి ఉన్న ధరలను పెంచి పేదలపై ఆర్థిక భారాన్ని మోపారన్నారు. అధిక ధరలకు విషపూరిత రసాయనాలు ఉన్న మద్యాన్ని అమ్మి రాష్ట్రంలో అందుబాటులో ఉన్నఇంటర్నేషనల్ బ్రాండ్స్ ను తరిమికొట్టారన్నారు. విషపూరిత మద్యం తాగలేక గంజాయికు బానిసై 1700 మందికి పైగా యువత ఆత్మహత్యకు పాల్పడ్డారని తెలిపారు. జే బ్రాండ్ మద్యం తాగిన యువత ఇప్పటికీ కిడ్నీ లివర్ సమస్యలతో ఆసుపత్రుల పాలై ఉన్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ పరిస్థితులను అధ్యయనం చేసి పారదర్శకత, ప్రజల ఆరోగ్యం, సామాజిక బాధ్యత, నియంత్రణ విధానం లక్ష్యాల ఆధారంగా మంచి పాలసీని తీసుకు వచ్చి నాణ్యమైన మద్యాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చిందన్నారు. ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా అంతర్జాతీయ బ్రాండ్స్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. గతంలో చాలా స్కాంలు దేశంలో బయట పడ్డాయని వాటి అన్నింటిని తలదన్నేది ఏపీలో బయట పడిన లిక్కర్ స్కాం అన్నారు. విషపూరిత రసాయనాలు కలిసిన చీఫ్ లిక్కర్‌తో గత ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాలతో ఆడుకుందని, ప్రజల ఆరోగ్యాలను పణంగా పెట్టి సంపాదించిన సొమ్ముతో టన్నుల టన్నులు బంగారం కొనడం, విదేశాల్లో మైన్స్ వ్యాపారం చేయడం, దుబాయి లాంటి ప్రాంతాల్లో సెల్ కంపెనీల ద్వారా మనీలాండరింగ్ చేయడం, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం లాంటివి నేడు సాంకేతికత ద్వారా స్కాం బయట పడుతుందన్నారు. డిల్లీలో జరిగిన స్కామ్ కంటే పదిరెట్లు ఎక్కువ స్కాం ఏపీలో జరిగిందని, ఈ స్కాం ద్వారా లూటీ చేసిన డబ్బుతో ఎన్నికల్లో గెలవాలని చూశారంటే వారు ప్రజాస్వామ్యాన్ని ఏ విధంగా ఖూనీ చేశారో ప్రజలందరూ గమనించాలన్నారు. దేశమంతా డిజిటల్ ట్రాన్సాక్షన్ పెంచాలని ప్రధాని మోదీ పిలుపునిస్తే గత ప్రభుత్వం మాత్రం నగదు రూపంలో మాత్రమే లావాదేవీలు చేశారని గుర్తు చేశారు. ఇది దేనికోసం దోచుకోవడానికి కాదా? అని ప్రశ్నించారు. బయట పడుతున్న నగదు డంప్ లను చూస్తుంటే.. దోపిడీ ఏవిధంగా ఉందో స్పష్టం అవుతుందన్నారు. ఎటువంటి రాజకీయ కక్షలు లేకుండా,ఎటువంటి తప్పుజరగకుండా, సాంకేతికతను ఉపయోగించుకొని సిట్ నిజాలను బయట పెడుతుందన్నారు. వైసీపీ నేతలు తాము చేసిన దోపిడీ నుండి ప్రజలను దారి మరల్చేందుకు యత్నిస్తున్నారని తెలిపారు. చట్టం తన పని తాను చేసుకు పోతోందని, తప్పు చేసిన వారు శిక్ష అనుభవించక తప్పదన్నారు.



## మెరిట్ విద్యార్థులకు యోగా సర్టిఫికెట్ల పంపిణీ




**నరసరావుపేట మేజర్ న్యూస్ :** యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ పల్నాడు జిల్లా ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక శిశుమందిర్‌లో మెరిట్ విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు హాజరై మెరిట్ విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా దత్త హాస్పిటల్ చైర్మన్‌తో పాటు ఇతర ప్రముఖ నాయకులు పాల్గొన్నారు. విద్యార్థుల సాధన ప్రతిభను ప్రశంసిస్తూ ఎమ్మెల్యే మాట్లాడుతూ యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ చేపడుతున్న కార్యక్రమాలు విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని ఆరోగ్య జీవనశైలిని ప్రోత్సహిస్తున్నాయని కొనియాడారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు వారి తల్లిదండ్రులు స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా పదవీ విరమణ

**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** తెలుగు ఉపాధ్యాయురాలు కాకుమాను అరుణ కుమారి పదవి విరమణ కార్యక్రమం ఆదివారం గుంటూరు నగరంలోని ఇన్నర్ రింగ్ రోడ్డు లో ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ కుమారి మాట్లాడుతూ.. 75 తాళ్లూరు,నారకోడూరు,నంబూరు నుండి ప్రమోషన్ పొంది చివరిగా హసనాబాద్ లో పదవీ విరమణ చేయుచున్న జులై 31వ తారీకు 2025 పలు స్కూళ్లలో విద్యార్థిని, విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించటం తనకెంతో సంతోషాన్ని ఇచ్చింది అన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నారు. తెలుగు పండిత్ విద్యాభ్యాసంలో విద్యార్థులను భావితరాలకు తీర్చిదిద్దే దిశగా తీసుకెళ్లటంలో ఎంతో కీలక పాత్ర ఉంటుందని ఆమె పేర్కొన్నారు. అనంతరం తోటి ఉద్యోగులు పలువురు అరుణ కుమారి సేవలను నిస్వార్థ, నిర్విరామ సేవకు నిలువెత్తు నిదర్శనంగా పేరుగాంచిన మా తెలుగు ఉపాధ్యాయిని కొనియాడారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, పలువురు ప్రముఖులు, కుటుంబ సభ్యులు పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.




## మాచవరం
## పెద్ద బావిలో పడి యువకుడు మృతి



**మాచవరం మేజర్ న్యూస్ :** మాచవరం పెద్ద బావిలో ఆదివారం మహంకాళి దుర్గాప్రవీణ్ సుమారు (22 ) యువకుడు మతిస్థిమితం లేక గత మూడు రోజులుగా కనిపించడం లేదని తల్లి తన కుమారుడు కనిపించడం లేదని వెతకడం ప్రారంభించింది. మాచవరం నుండి పిన్నెల్లి వెళ్లే మాచవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న పెద్దబావిలో ఆదివారం ఉదయం బావిలో శవం కనిపించడం చూసి బంధువులకు తెలియజేశారు వెంటనే వారి కుటుంబ సభ్యులు వచ్చి ఈ బాబుకు మతిస్థిమితం లేదని అందుకనే కాలుజారి బావిలో పడి ఉంటాడని కుటుంబ సభ్యులు తెలిపారు.

## వినుకొండలో జరిగే సిపిఐ పల్నాడు జిల్లా ద్వితీయ మహాసభలను జయప్రదం చేయండి

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :**
పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాదరావు మాట్లాడుతూ ఈనెల 7, 8 తేదీలలో వినుకొండలో జరిగే సిపిఐ పల్నాడు జిల్లా ద్వితీయ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆగస్టు ఏడవ తేదీన వినుకొండ పట్టణంలో ర్యాలీ, బహిరంగ సభ జరుగుతుందని, ఈ బహిరంగ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ హాజరుకానున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను విడనాడాలని, మోడీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలను విడనాడాలని ఆయన అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజా పోరాటాలకు శ్రీకారం చుడతామని, ఇచ్చినటువంటి హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభల్లో జిల్లా సమగ్ర అభివృద్ధిపై చర్చించి పార్టీ నిర్మాణ భవిష్యత్తు కార్యక్రమాన్ని రూపొందించుకునేందుకు ఈ మహాసభలు ఎంతగానో దోహదపడనున్నాయన్నారు. అనంతరం సత్తెనపల్లి నియోజకవర్గ కన్వీనింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ కన్వీనర్ గా ముసునూరి రమేష్ బాబు, సత్తెనపల్లి పట్టణ కన్వీనర్ గా వల్లెం లక్ష్మీ చెన్నకేశవరావులతోపాటు మరో 15 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కన్వీనింగ్ కమిటీ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు షేక్ హుస్సేన్, కాసా రాంబాబు, అరసం రాష్ట్ర నాయకులు శరత్ చంద్ర జ్యోతి శ్రీ, సుభాని, నాయకులు మన్నెం నరసింహారావు, పొన్నూరి రోశయ్య, ఆర్ శేషయ్య, ఏఐటియుసి నాయకులు కంబాల శ్రీనివాసరావు, ఆటో యూనియన్ నాయకులు డి మస్తాన్, వెంకటలక్ష్మి, శివమ్మ, తోటా రామ తిరుపతిరావు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జూలకంటి





**మాచర్ల, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా, మాచర్లలోని వి.వి.ఎన్ గార్డెన్ నందు యాగంటి వెంకటేశ్వర్లు, యలమాటి సత్యనారాయణల మనమరాళ్లకు నిర్వహించిన ఓణీల బహుకరణ మహోత్సవం శనివారం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు చిరంజీవులు మోక్ష శ్రీ, సహస్రలను ఆశీర్వదించారు. అనంతరం కుటుంబ సభ్యులను అభినందించిన జూలకంటి, ఇలాంటి సంప్రదాయ వేడుకలు కొత్త తరం పిల్లలకు సాంస్కృతిక వారసత్వాన్ని తెలియజేసే అవకాశమని వ్యాఖ్యానించారు. కార్యక్రమానికి స్థానిక ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, బంధువులు, స్నేహితులు భారీగా హాజరై వేడుకను మరింత వైభవంగా మార్చారు. సంప్రదాయ సంగీతం, సాంస్కృతిక కార్యక్రమాలు ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## వైకుంఠ సమారాధనలో పాల్గొన్న ఎమ్మెల్యే జూలకంటి



**మాచర్ల, మేజర్ న్యూస్ :** మాచర్ల కోదండరామాలయం ఆవరణలో భవాని అప్పారావు సతీమణి స్వర్గీయ వెంకట్రావమ్మ వైకుంఠ సమారాధన కార్యక్రమం శోకసంతప్త వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు. స్వర్గీయ వెంకట్రావమ్మ భౌతిక స్మృతులకు నివాళులు అర్పించి, భవాని అప్పారావు కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం అందిస్తూ, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. కుటుంబానికి తన పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, బంధువులు, గ్రామస్తులు హాజరై, వెంకట్రావమ్మ మానవీయ గుణాలను స్మరించుకున్నారు.

## సాయినగర్ లో సుపరిపాలన తొలి అడుగు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు శనివారం రాత్రి పట్టణంలోని సాయి నగర్‌లో జరిగిన సుపరిపాలన తొలి అడుగూ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్థానిక నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. పథకాలకు సంబంధించిన బ్రోచర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం స్థానిక ప్రజలలో సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన పెంచడంలో కీలక పాత్ర పోషించింది.

# దేశాన్ని ప్రపంచ తయారీ కేంద్రంగా మార్చండి






- ఐఐఎం రాయ్‌పూర్ మాజీ డైరక్టర్ డాక్టర్ రామ్ కుమార్ కాకాని పిలుపు
- ప్రతి ఒక్కరి పట్టుదలే పెట్టుబడి కావాలి
- సమస్యల గుర్తింపుతోనే ఆవిష్కరణలు సాధ్యం విజ్ఞాన్స్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య
- 1191 మంది విద్యార్థులకు డిగ్రీలు అందజేత

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** భారతదేశాన్ని ప్రపంచ తయారీ కేంద్రంగా మార్చడం మరియు సమ్మిళిత, స్థిరమైన వృద్ధిని నిర్ధారించడం వంటి లక్ష్యాలు మన ముందున్నాయని ఐఐఎం రాయ్‌పూర్ మాజీ డైరక్టర్ డాక్టర్ రామ్ కుమార్ కాకాని అన్నారు. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఆన్‌లైన్ లెర్నింగ్, ఓపెన్ అండ్ డిస్టెన్స్ లెర్నింగ్‌లో ఎంబీఏ, ఎంబీఏ పూర్తి చేసిన విద్యార్థులకు 3వ స్నాతకోత్సవం, పాలిటెక్నిక్ ఎడ్యుకేషన్ మొదటి స్నాతకోత్సవాన్ని ఆదివారం వర్సిటీ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐఐఎం రాయ్‌పూర్ మాజీ డైరక్టర్ డాక్టర్ రామ్ కుమార్ కాకాని మాట్లాడుతూ.. భారతంలో అర్జునుడు తన లక్ష్యమైన చేప కన్నుపైనే గురి పెట్టినట్లుగా.. విద్యార్థులు కూడా తమ లక్ష్యంపైనే దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. కృషితో ఏ రంగంలోనైనా ఋషులుగా మారొచ్చని చెప్పారు. మెరుగైన సమాజ నిర్మాణం కోసం మనిషి 105 సంవత్సరాల జీవితకాలానికి సరిపోయేట్లుగా ప్రణాళికలు రచించుకోవాలని సూచించారు. విద్యార్థులు నేటి సోషల్ ప్రపంచంలో మునిగిపోకుండా వ్యక్తిగత ప్రపంచం, వృత్తిపరమైన ప్రపంచానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. మనమందరం చూడాలని కోరుకునే అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడంలో విద్యార్థులందరూ దోహదపడాలని పిలుపునిచ్చారు. ఒక దేశంగా, మనకు ప్రతిష్ఠాత్మక లక్ష్యాలు ఉన్నాయని, ఇవి కేవలం విధాన ఆశయాలు కాదని, అవి మీ శక్తి, మీ నైపుణ్యాలు మరియు మీ ఆలోచనలు అవసరమయ్యే మిషన్‌లని తెలియజేసారు. మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, ప్రైవేట్ పెట్టుబడులను పెంచడం లేదా మన విద్య మరియు ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలను బలోపేతం చేయడం వంటి అంశాల్లో మీ భాగస్వామ్యం ఎంతో ముఖ్యమన్నారు. పట్టభద్రులు ఈ బాధ్యతలను నెరవేర్చే ప్రయత్నం చేస్తున్నప్పుడు వారికి దార్శనికులైన అధ్యాపకులు, విద్యావేత్తలు మరియు సంస్థల సమిష్టి సహకారం అవసరమని చెప్పారు. .2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం యొక్క ఆకాంక్షలను సాకారం చేసుకోవడానికి , సానుకూల మార్పును నడిపించడానికి మన సమిష్టి జ్ఞానం, నైపుణ్యం , అభిరుచిని ఉపయోగించుకుందామని పిలుపునిచ్చారు. భారతదేశ భవిష్యత్తును రూపొందించడంలో యువత యొక్క ప్రధాన పాత్రను మీ పాత్రను 'వికసిత్ భారత్ : 2047: వాయిస్ ఆఫ్ యూత్' ఎంతో చక్కగా వివరిస్తుందన్నారు.

**పట్టుదలే పెట్టుబడి :** విజయవాడలోని ఆర్ఆర్ స్పోర్ట్స్ ఫౌండర్ గల్లా రాధా రాణి మాట్లాడుతూ లక్ష్యాన్ని చేధించడంలో పట్టుదలే పెద్ద పెట్టుబడి అని, పట్టుదలతోనే లక్ష్య సాధన సాకారమవుతుందని చెప్పారు. 1191 మంది విద్యార్థులకు విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ డిగ్రీలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిపుణులు మాత్రమే సమాజానికి ప్రగతిని అందించగలన్న నేపథ్యంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ తీసుకున్న డిస్టెన్స్ మరియు ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ ప్రారంభానికి సంబంధించిన కృషి నిజంగా అభినందనీయమన్నారు సమస్యల గుర్తింపుతో ఆవిష్కరణలు సాధ్యం అని: విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య చెప్పారు. విద్యార్థులు ముందుగా సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించాలని, ఆ సమస్యల పరిష్కారానికి నూతన ప్రాజెక్టులను చేపట్టి సరికొత్త ఆవిష్కరణలకు నాంది పలకాలని పిలుపునిచ్చారు. డిజిటల్ పరివర్తన ఇకపై మనందరికీ ఒక ఎంపిక కాదు.. ఇది ఒక అవసరంగా మారిందని అన్నారు. మీరు నేర్చుకున్న మేనేజ్‌మెంట్ ప్రిన్సిపుల్స్‌ను.. నాయకత్వం, వ్యూహాత్మక ఆలోచన, కార్యకలాపాలు, హెచ్ఆర్ లేదా ఆర్థికం అయినా.. మీ కార్యాలయాలు సమాజంలో వర్తింపజేయమని కోరారు. నిరంతర అభ్యాసం అవసరం అని విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు విద్యార్థులకు సూచించారు. ఎప్పటికీ భారతీయ విలువలను వదలకూడదన్నారు. ప్రపంచ దేశాలు భారతదేశాన్ని ఆర్థికంగా ఎదుగుతున్న దేశంగా కాకుండా, ప్రపంచ సాంస్కృతికత నాగరికతకు నాయకత్వం వహించే దేశంగా చూస్తున్నాయని చెప్పారు. డిప్లొమా విద్యార్థులందరూ భారతదేశ భవిష్యత్తు అభివృద్ధికి మౌలిక భద్రతలాంటి వారని పేర్కొన్నారు. స్కిల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాలు డిప్లొమా ఇంజినీర్ల అవసరాన్ని స్పష్టంగా చూపుతున్నాయని తెలియజేసారు.

**అంబరాన్నింటిన సంబరం** డిగ్రీలు చేతబట్టుకున్న వేళ విద్యార్థుల సంబరం అంబరాన్ని అంటింది. కేరింతలతో వర్సిటీ ప్రాంగణమంతా హొరెత్తిపోయింది. విద్యార్థులందరూ గుర్తుగా సెల్ఫీలు దిగారు. దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని ప్రతిన బూనారు. విద్యార్థులంతా తలపాగా, కండువా వేసుకుని అచ్చతెలుగు సంప్రదాయాన్ని ప్రదర్శించారు. సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబిస్తూనే సాంకేతిక విద్యా సర్టిఫికెట్లను పొందారు. కార్యక్రమంలో ఐఐఎం రాయ్‌పూర్ మాజీ డైరక్టర్ డాక్టర్ రామ్ కుమార్ కాకాని, గౌరవ డాక్టరేట్ గ్రహీత విజయవాడలోని ఆర్ఆర్ స్పోర్ట్స్ ఫౌండర్ గల్లా రాధా రాణి, విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, బోర్డు ఆఫ్ మేనేజ్‌మెంట్ సభ్యులు, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, అకడమిక్ కౌన్సిల్, ఆయా విభాగాల డీన్లు, సీడీఓఈ డైరక్టర్లు, స్నాతకోత్సవ కన్వీనర్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ క్రెస్ట్ గేట్ల నీటి విడుదల నిలిపివేత

## పర్యాటకుల నిరాశ



**పల్నాడు జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ :** తెలుగు రాష్ట్రాల జీవనాడి, కృష్ణమ్మ ఒడిలో అద్భుత దృశ్యాలను చూసేందుకు ఆదివారం ఉదయం నాగార్జునసాగర్ జలాశయానికి గంపెడు ఆశలతో తరలివచ్చిన పర్యాటకులు నిరాశతో వెనుదిరిగారు. శ్రీశైలం జలాశయం నుంచి వరద ప్రవాహం (ఇన్‌ఫ్లో) తగ్గడంతో నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ అధికారులు క్రెస్ట్ గేట్ల నుంచి నీటి విడుదలను నిలిపివేశారు. ఈ నేపథ్యంలో కృష్ణానది పరవళ్ళు, స్పిల్‌వే గేట్ల నుంచి నీటి ఉధృతిని చూసేందుకు వచ్చిన సందర్శకులు ఒక్కసారిగా నిరుత్సాహానికి గురయ్యారు. జులై నెలలో ఎగువ ప్రాంతాలైన కర్ణాటక, మహారాష్ట్రలో కురిసిన భారీ వర్షాల కారణంగా శ్రీశైలం జలాశయానికి 2,89,670 క్యూసెక్కుల వరద నీరు చేరింది. దీంతో శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్‌కు 3,02,478 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. జులై 31 నాటికి శ్రీశైలం జలాశయం 8 గేట్ల ద్వారా 2,16,520 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు పంపింది. అయితే ఎగువ ప్రాంతాల్లో వర్షాలు తగ్గుముఖం పట్టడంతో శ్రీశైలం జలాశయానికి ఇన్‌ఫ్లో గణనీయంగా తగ్గింది. ప్రస్తుతం శ్రీశైలంలో నీటి మట్టం 885 అడుగుల సామర్థ్యానికి గాను 882.80 అడుగుల వద్ద ఉండగా, నీటి నిల్వ 215.80 టీఎంసీలకు గాను 203.42 టీఎంసీలుగా నమోదైంది. ఈ పరిస్థితుల్లో నాగార్జునసాగర్ జలాశయం నీటి మట్టం 590 అడుగుల పూర్తి సామర్థ్యానికి గాను 586.60 అడుగుల వద్ద ఉంది, నీటి నిల్వ 312 టీఎంసీలకు గాను 302 టీఎంసీలుగా ఉంది. వరద ఉధృతి తగ్గడంతో అధికారులు ఆగస్ట్ 3 తర్వాత క్రెస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదలను నిలిపివేశారు. గతంలో జులై 29న 26 క్రెస్ట్ గేట్ల ద్వారా 2,68,004 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు, కానీ ప్రస్తుతం ఇన్‌ఫ్లో 55,387 క్యూసెక్కులకు పడిపోవడంతో గేట్లు పూర్తిగా మూసివేయబడ్డాయి. **పర్యాటకుల నిరాశ..** ఆదివారం కావడంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి వేలాది మంది పర్యాటకులు నాగార్జునసాగర్‌కు చేరుకున్నారు. కృష్ణానది పరవళ్ళు, స్పిల్‌వే గేట్ల నుంచి నీటి ఉధృతిని చూసేందుకు ఉత్సాహంతో వచ్చిన వారు, గేట్లు మూసివేయబడి నీటి విడుదల ఆగిపోవడంతో నిరాశ చెందారు. "మేము గేట్ల నుంచి నీరు విడుదలయ్యే అద్భుత దృశ్యం చూసేందుకు దూరం నుంచి వచ్చాం. కానీ గేట్లు మూసివేయడంతో ఖాళీ చేతులతో వెనుదిరగాల్సి వచ్చింది," అని నరసరావుపేట నుంచి వచ్చిన ఒక పర్యాటకుడు తెలిపారు. ప్రాజెక్ట్ అధికారులు మాత్రం ఈ నిర్ణయం వరద ప్రవాహం తగ్గడంతో అనివార్యమని తెలిపారు. "శ్రీశైలం నుంచి ఇన్‌ఫ్లో తగ్గడంతో నీటి విడుదలను నిలిపివేయాల్సి వచ్చింది. జలాశయం నీటి నిల్వను సమర్థవంతంగా నిర్వహించడానికి ఈ చర్య తప్పనిసరి," అని ఒక సీనియర్ అధికారి వివరించారు. గతంలో నీటి విడుదల సమయంలో పర్యాటకుల భారీ రద్దీతో శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాంతాలు కళకళలాడాయి. అయితే అధికారులు పర్యాటకులను జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. "సెల్ఫీలు, రీల్స్ కోసం నీటి దగ్గరకు వెళ్లడం ప్రమాదకరం. నీటి తడి వల్ల జారే ప్రమాదం ఉంది," అని శ్రీశైలం అధికారులు గతంలో సూచించారు. నాగార్జునసాగర్ వద్ద కూడా ఇలాంటి జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు. నాగార్జునసాగర్ జలాశయం వద్ద క్రెస్ట్ గేట్ల నుంచి నీటి విడుదల నిలిపివేయడం పర్యాటకులకు నిరాశ కలిగించినప్పటికీ, జలాశయ నిర్వహణలో ఇది అనివార్య నిర్ణయంగా అధికారులు చెబుతున్నారు. ఎగువ ప్రాంతాల్లో వర్షాలు మళ్లీ ఊపందుకుంటే తిరిగి నీటి విడుదల జరిగే అవకాశం ఉందని, అప్పుడు పర్యాటకులు మరోసారి కృష్ణమ్మ అందాలను ఆస్వాదించవచ్చని అధికారులు తెలిపారు. ప్రస్తుతానికి, తెలుగు రాష్ట్రాల పర్యాటకులు మరో అవకాశం కోసం ఎదురుచూడాల్సిందే.


జనం కోసమే నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత
శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని
ముఖులిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా
మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని
ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం..

టి.బాలు
బ్రాంచ్ మేనేజర్,
సెల్: 9440747307

ఎన్.లక్ష్మీనారాయణ
రీజనల్ మేనేజర్
సెల్: 6301107116

విలేఖరులు కావలెను..

| | |
|---|---|
| వినుకొండ | : శావల్యాపురం, నూజెండ్ల |
| నరసరావుపేట | : రొంపిచర్ల, నరసరావుపేట రూరల్ |
| పెదకూరపాడు | : బెల్లంకొండ, క్రోసూరు, అచ్చంపేట, అమరావతి |
| సత్తెనపల్లి | : నకరికల్లు |
| తెనాలి | : తెనాలి రూరల్, కొల్లిపర |
| ప్రత్తిపాడు | : పెదనందిపాడు, కాకుమాను, వట్టిచెరుకూరు |
| మంగళగిరి | : తాడేపల్లి, మంగళగిరి |